APBIL/26/A4072.

# గోదావరి భవిష్యత్ వార్త

గోదావరి స్పెషల్ బులిటెన్

తెలుగు దినపత్రిక

సంపుటి : 1 | సంచిక : 72 | ఆగస్టు 11 మంగళవారం 2026 | పేజీలు : 8 | వెల : 2 రూ.

## మిగిలిపోయిన అర్హులకూ 'నేతన్నల సేవలో' పథకం కింద ఆర్థిక సాయం

అమరావతి : సీఎం చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా నేతన్నల సేవలో పథకానికి ఇటీవలే శ్రీకారం చుట్టామని మంత్రి సవిత తెలిపారు. సోమవారం రాష్ట్ర సచివాలయంలో నేతన్నల సేవలో పథకంపై మంత్రి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంకా మిగిలిపోయిన అర్హులను గుర్తించి అందరికీ రూ.25 వేల ఆర్థిక సాయం అందించాలని ఆదేశించారు. అనంతరం మంత్రి మీడియాతో మాట్లాడుతూ.. 71,536 మంది నేతన్నలకు రూ.25 వేల చొప్పున ఆర్థిక సాయం అందించామన్నారు. ఇంకా మిగిలిన అర్హులైన నేతన్నలకు కూడా ఆర్థిక సాయం అందిస్తామని చెప్పారు. 13,678 మంది నేతన్నల సేవలో పథకానికి దరఖాస్తులు చేసుకున్నారని.. వారిలో అర్హులను గుర్తించి నేతన్నల నేస్తం పథకం వర్తింపజేస్తామని వెల్లడించారు.

## ఈ జీవోకు, ఫార్చ్యూన్ ఇండియా కథనానికి సంబంధం లేదు

అమరావతి : ఫార్చ్యూన్ ఇండియా పత్రికలో మంత్రి నారా లోకేశ్‌పై వ్యాసం కోసం కోటి రూపాయలకుపైగా ప్రభుత్వ ధనం ఖర్చు చేశారన్న ప్రచారం పూర్తిగా అవాస్తవమని ప్రభుత్వం స్పష్టం చేసింది. లోకేశ్‌పై తప్పుడు ప్రచారాన్ని ఖండించింది. సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న జీవోకు, ఫార్చ్యూన్ ఇండియా కథనానికి ఎలాంటి సంబంధం లేదని స్పష్టం చేసింది. 18-1-2025న జారీ చేసిన జీవో.. ప్రపంచ ఆర్థిక సదస్సు(జెబిటీశ్రీ.ఇ ఎ॥శీఅశిఎఱష ఖీశీతీబఎ -2025)లో ఏపీ పెట్టుబడి అవకాశాల ప్రచారం కోసం ఇచ్చిందని.. ఓ ఆంగ్ల ఛానల్‌కు చెల్లింపులు చేయాలని ఇచ్చిన ప్రభుత్వ ఆదేశాలే ఆ జీఓలో ఉన్నాయని ఏపీ సర్కార్ వెల్లడించింది. ఫార్చ్యూన్ ఇండియా, CNBC TV రెండు వేర్వేరు సంస్థలని.. రెండింటికీ ఎలాంటి సంబంధం లేదని సర్కార్ వివరణ ఇచ్చింది. జీవోను వక్రీకరించి మంత్రి నారా లోకేశ్‌పై దుష్ప్రచారం చేస్తున్నారని ఆరోపించింది. ప్రజలకు ఉద్దేశపూర్వకంగా తప్పుడు సమాచారం అందించడం నేరమని హెచ్చరించింది. తప్పుడు ప్రచారం చేస్తున్న వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరిక జారీ చేసింది.

## గల్ఫ్‌లో తెలంగాణ జనసేన కార్యవర్గం ఏర్పాటుకు సన్నాహాలు



తెలంగాణలో జనసేన పార్టీని బలోపేతం చేయాలనే లక్ష్యంతో గల్ఫ్ దేశాల్లో జనసేన నాయకులు కసరత్తు మొదలుపెట్టారు. ఈ మేరకు దుబాయిలో పలువురు తెలంగాణ యువత జనసేన పార్టీలో చేరారు. జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి రామ్ తాళ్లూరి సూచనల మేరకు, గల్ఫ్ దేశాల్లోని తెలంగాణ జనసైనికులను ఏకతాటిపైకి తీసుకువచ్చే ప్రయత్నంలో భాగంగా, గల్ఫ్ జనసేన ఇన్‌చార్జ్ కేసరి త్రిమూర్తులు ఆధ్వర్యంలో దుబాయ్‌లో ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా సుమారు 20 మంది తెలంగాణ యువత జనసేన పార్టీలో చేరగా, వారికి గల్ఫ్ జనసేన నాయకులు ఘనంగా స్వాగతం పలికారు. తెలంగాణలో జనసేన పార్టీని క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేయడంతో పాటు, గల్ఫ్ దేశాల్లో నివసిస్తున్న తెలంగాణ జనసైనికులు, వీర మహిళలు, యువతను ఒకే వేదికపైకి తీసుకువచ్చేందుకు గల్ఫ్‌లో తెలంగాణ జనసేన కార్యవర్గాన్ని ఏర్పాటు చేసే ఆలోచనలో ఉన్నట్లు నాయకులు తెలిపారు. ఇందుకు సంబంధించి త్వరలోనే కార్యాచరణ రూపొందించి ముందుకు వెళ్తున్నట్లు పేర్కొన్నారు. విదేశాల్లో ఉన్న తెలంగాణ యువతను జనసేన పార్టీకి మరింత చేరువ చేయడం, పార్టీ సిద్ధాంతాలను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లడం, పవన్ కళ్యాణ్ ఆశయాల సాధనలో యువతను భాగస్వాములను చేయడం తమ ప్రధాన లక్ష్యమని తెలిపారు. గల్ఫ్ నుంచి తెలంగాణ వరకు పార్టీ కార్యక్రమాలకు అవసరమైన సహకారం, సమన్వయం అందించే విధంగా ముందుకెళతామని పేర్కొన్నారు. ఈ సందర్భంగా గల్ఫ్ జనసేన యూఏఈ ఎగ్జిక్యూటివ్ టీమ్ సభ్యులు నున్న రాజేష్, పొట్టిపోతు సుబ్రహ్మణ్యం, బండారు శివాజీ, నత్త తోలేటి, పెద్దిరెడ్డి వెన్నల తదితరులు పాల్గొని జనసేన పార్టీలో చేరిన తెలంగాణ యువతను అభినందించారు. పార్టీలో చేరిన యువత మాట్లాడుతూ, విదేశాల్లో ఉన్నప్పటికీ మాతృభూమిపై తమ బాధ్యతను మరచిపోమని అన్నారు. తెలంగాణ అభివృద్ధి, యువత భవిష్యత్తు, ప్రజా సమస్యల పరిష్కారం కోసం జనసేనతో కలిసి పనిచేస్తామని తెలిపారు. తెలంగాణలో పార్టీ బలోపేతానికి తమ వంతు కృషి చేస్తామని స్పష్టం చేశారు. 'విదేశాల్లో ఉన్నా మాతృభూమిపై మమకారం తగ్గదు. తెలంగాణ అభివృద్ధి, యువత భవిష్యత్తు, ప్రజా సమస్యలపై అవగాహనతో జనసేనతో కలిసి పనిచేసేందుకు యువత ముందుకు రావడం అభినందనీయం. గల్ఫ్‌లో ఉన్న జనసైనికులు, పవన్ కళ్యాణ్ అభిమానులు తెలంగాణలో జనసేన పార్టీని బలోపేతం చేసేందుకు ముందుకు రావాలి' అని కేసరి త్రిమూర్తులు పిలుపునిచ్చారు. దుబాయి వేదికగా గల్ఫ్ దేశాల నుంచి తెలంగాణ వరకు జనసేన జెండాను మరింత బలంగా ఎగురవేయాలనే సంకల్పంతో యువత ముందుకు సాగుతోందని అన్నారు. రాబోయే రోజుల్లో మరింత మంది తెలంగాణ యువతను జనసేనలో భాగస్వాములను చేస్తూ పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని నాయకులు పేర్కొన్నారు.

## రౌడీలను, గంజాయి బ్యాచ్‌లను అణిచివేస్తాం.. సీఎం వార్నింగ్

ఏలూరు : ఏపీలో డబుల్ ఇంజన్ స్పీడుతో ముందుకెళ్తున్నామని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు. సోమవారం ఏలూరు జిల్లాలోని కలిదిండిలో 'మీ భూమి- మీ హక్కు' కార్యక్రమంలో పట్టాదార్ పాస్ పుస్తకాలను సీఎం పంపిణీ చేశారు. అక్కడ ఏర్పాటు చేసిన భారీ బహిరంగ సభలో ముఖ్యమంత్రి ప్రసంగించారు. ప్రజల ఉత్సాహం చూస్తుంటే, ఎప్పుడు ఎన్నికలు జరిగినా ఎన్డీఏదే విజయమనిపిస్తోందని తెలిపారు. అటు కేంద్రం, ఇటు రాష్ట్రం డబుల్ ఇంజన్ స్పీడుతో ముందుకు పోతున్నామని చెప్పుకొచ్చారు. స్వాతంత్ర్యం రాకముందు రెండో ప్రపంచ యుద్ధంలో పాల్గొన్న వారికి పట్టాలు ఇచ్చారని ప్రస్తావించారు. అప్పటి సమస్యలు ఇప్పుడు పరిష్కారించామని సీఎం వెల్లడించారు. ఇంతకన్నా రాజకీయ జీవితంలో కావాల్సినదేముందని తెలిపారు. ప్రజలకు ఇచ్చిన పట్టాదార్ పాస్ పుస్తకాల్లో ఎవరి ఫొటో వేసుకోడానికి వీల్లేదని స్పష్టం చేశారు. వైసీపీ హయాంలో వారు భూములు అడిగితే, ప్రజలు ఇవ్వకపోతే, ఆ భూములను 22ఏ లో పెట్టి ఇబ్బందులు పెట్టారని ధ్వజమెత్తారు. ఆయా సమస్యలు పరిష్కరిస్తే, ప్రజలు జేజేలు కొడతారని పేర్కొన్నారు. ప్రజల సమస్యలు పరిష్కరించకపోతే 151 సీట్ల పార్టీ ఏమైందో ప్రజలు చూశారని సీఎం చంద్రబాబు అన్నారు. తాను కూడా బటన్ నొక్కవచ్చని, పరదాల చాటున రావచ్చని, విమానంలో తిరిగి వెళ్లిపోవచ్చని కానీ జగన్ లాగా తాను చేయనని తెలిపారు. ఇలా చేస్తే ప్రజల సమస్యలు పరిష్కారమవుతాయా అని ప్రశ్నించారు. ఇప్పటి వరకు రాష్ట్రంలో 7700 గ్రామాల్లో 32 లక్షల 32 వేల పాస్ పుస్తకాలు ఇచ్చామని ప్రస్తావించారు. బ్లాక్ చెయిన్ టెక్నాలజీ ఉపయోగించి పాస్ పుస్తకాలు చేయించామని తెలిపారు. దానిలోని వివరాలు ఎవరు మార్చలేరని అన్నారు. 9365 గ్రామాల్లో 68 లక్షల 64వేల పాస్ పుస్తకాలు ఇవ్వాలని తెలిపారు. రాబోయే ఏడు నెలల్లో వాటిని పూర్తి చేయాలని అధికారులను ఆదేశించామని పేర్కొన్నారు. రౌడీలను, గంజాయి బ్యాచ్‌లను అణిచివేస్తామని సీఎం వార్నింగ్ ఇచ్చారు. పట్టాదార్ పాస్ పుస్తకాల పంపిణీ గౌరవప్రదమైన కార్యక్రమమని సీఎం చంద్రబాబు తెలిపారు. ప్రతి ఒక్కరి ఆత్మగౌరవానికి సంబంధించిన కార్యక్రమమని చెప్పారు. కోటి మందికి పట్టాలు ఇచ్చేటప్పుడు అవినీతి జరుగుతుందని.. అది జరగకుండా ఉండాలనే గ్రామసభల్లో ఇచ్చామని ప్రస్తావించారు. ప్రజలు కూడా కుటుంబ వివాదాలు తగ్గించుకుని, లిటిగేషన్లు లేకుండా చూడాలని సూచించారు. తాను నాలుగోసారి సీఎంగా చేస్తున్నానని.. సీఎం పదవి తనకు కొత్తమే కాదని చెప్పారు. అప్పటికన్నా స్పీడు పెంచానని తెలిపారు. టెక్నాలజీ కూడా పెంచామని వెల్లడించారు. ఈ జిల్లాలో ఎక్కడ చూసినా చేపల చెరువులు ఉంటాయని ప్రస్తావించారు.. తాగునీరు మాత్రం ఉండదని చెప్పారు. కైకలూరులో తాగునీటి ఎద్దడి నివారణకు రూ.36 కోట్లను మంజూరు చేశామని తెలిపారు. సూపర్ సిక్స్ అమలు చేశామని స్పష్టం చేశారు. గుంతలు లేని రోడ్లపై సజావుగా ప్రయాణం చేసేలా చేస్తామని వెల్లడించారు.ఇప్పటికే గడ్డు పరిస్థితులు అధిగమిస్తూ, ముందుకు పోతున్నామని చెప్పారు.ప్రపంచం అంతా ఆహారపు అలవాట్లు మారుతున్నాయని సీఎం చంద్రబాబు వివరించారు.. భవిష్యత్తు అంతా ఆక్వారంగానిదే అని ఆనాడే చెప్పామని ప్రస్తావించారు. ఆక్వారంగాన్ని ఆదుకోవడానికి రూపాయిన్నరకే కరెంటు ఇచ్చామని తెలిపారు. వైసీపీ హయాంలో జోన్, నాన్ ఆక్వా జోన్ అని చెప్పి ఆక్వారంగాన్ని ఇబ్బంది పెట్టారని ధ్వజమెత్తారు. ఏపీలో ఒక దౌర్భాగ్య పార్టీ ఉందని.. అదే గొడ్డలి పార్టీ అని విమర్శించారు. తన 48 ఏళ్ల సుదీర్ఘ రాజకీయ జీవితంలో ఎన్నో సమస్యలు చూశామని ప్రస్తావించారు. అప్పట్లో నక్సలైట్ల సమస్య ఉండేదని చెప్పారు. తాను వేంకటేశ్వరస్వామి దర్శనానికి వెళ్తుంటే, 23 క్లామోర్‌మైన్స్ పెట్టి చంపాలని చూశారని అన్నారు. తాను భయపడలేదని.. తాను ప్రజలకు చేసిన మంచి తనను కాపాడుతుందని భావించానని అన్నారు. రాయలసీమ రాజకీయ ముఠా కక్ష్యలు .. లేకుండా చేయాలని గట్టిగా తాము నిర్ణయించుకున్నామని.. వాటిని లేకుండా చేశామని తెలిపారు. హైదరాబాద్‌లో గతంలో మత కక్ష్యలను రెచ్చగొట్టి, ఆరునెలలు కర్ఫ్యూ ఉండే పరిస్థితి ఉండేదని సీఎం చంద్రబాబు చెప్పారు. 2019 నుంచి 2024 వరకు గంజాయి బ్యాచ్, బ్లేడ్ బ్యాచ్‌లు ఉండేవని, రౌడీయిజం చెలాయించేవారని అన్నారు. రౌడీయిజాన్ని పూర్తిగా అరికట్టామని స్పష్టం చేశారు. కొంతమంది పొగాకు రైతులు మంచి రేటు వస్తుందని ఎక్కువగా పంట వేశారని తెలిపారు. దానివల్ల రేటు తగ్గిందని.. తాము కేంద్రప్రభుత్వంతో మాట్లాడి పరిష్కరిస్తున్నామని వెల్లడించారు.

# ఎఫ్‌సీఆర్ఏ బిల్లు నెగ్గుతుందా... ఎంత మెజారిటీ కావాలి ?



కేంద్ర ప్రభుత్వం ఎఫ్‌సీఆర్ఏ బిల్లుని ఈ సమావేశాల్లో పెట్టి ఆమోదించుకోవాలని చూస్తోంది. ఈ బిల్లు చట్టంగా చేయాలని గట్టి పట్టుదలగా ఉంది. అయితే కేంద్ర ప్రభుత్వం తెస్తున్న ఈ బిల్లు విషయంలో విపక్షాలు అయితే సుముఖంగా లేవు అవి ఎఫ్‌సీఆర్ఏ బిల్లుని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాయి.ఎఫ్ సీఆర్ఏ అంటే విదేశీ విరాళాల నియంత్రణ చట్టం బిల్లు ఆమోదం వద్దు అంటున్నాయి. ఈ బిల్లులో విధించిన అనేక నిబంధనల వల్ల స్వచ్ఛంద సంస్థలు ఎంజీవోలు ఇబ్బందులు పడతాయని చెబుతున్నాయి. అంతే కాదు రాజకీయ కక్ష సాధింపులకు ఈ చట్టాన్ని వాడుకునే అవకాశం ఉందని కూడా వాదిస్తున్నాయి. ఇదంతా కేంద్రం పారదర్శకత పేరుతో ఎన్జీవోల హక్కులను అణచివేస్తోందని విపక్షాలు విమర్శిస్తున్నాయి. అయితే బీజేపీ మాత్రం ఈ వర్షాకాల సమావేశాలలోనే ఎఫ్‌సీఆర్ఏ బిల్లుని ప్రవేశపెట్టి ఆమోదించుకోవాలని పట్టుదలగా ఉంది. అసలే డీలిమిటేషన్ బిల్లు ఆమోదం పొందలేదు, అలాగే మహిళా బిల్లు పెండింగులో ఉంది. దాంతో ఈ కీలకమైన బిల్లు ఎఫ్‌సీఆర్ఏ అయినా ఆమోదం చేసుకోవాలని చూస్తోంది. అయితే ఈ బిల్లు లోక్ సభ రాజ్యసభలో నెగ్గుతుందా ఒకవేళ నెగ్గితే ఎంత మెజారిటీ ఉండాలి అన్నది కూడా చర్చకు వస్తోంది. సాధారణంగా పార్లమెంటులో ఎలాంటి చట్ట సవరణ బిల్లు అయినా నెగ్గడానికి ఉభయ సభలలో హాజరై ఓటు వేసిన సభ్యులలో సాధారణ మెజారిటీ అంటే యాభై శాతం 50 పై చిలుకు ఉంటే సరిపోతుంది. అయితే విదేశీ విరాళాల నియంత్రణ చట్ట సవరణ రాజ్యాంగ సవరణ బిల్లు కాదు కాబట్టి దీనికి మూడింట రెండు వంతుల మెజారిటీ అవసరం లేదు. దాంతో ఎఫ్‌సీఆర్ఏ బిల్లు ప్రస్తుత పార్లమెంటులోనే చర్చకు పెట్టి ఆమోదించుకోవాలని కేంద్ర ప్రభుత్వం చూస్తోంది. ఇక ఈ బిల్లు గురించి కేంద్ర ప్రభుత్వం అంతా మంచికే అని అంటోంది. ఈ బిల్లు విదేశీ నిధుల దుర్వినియోగం అరికట్టడంతో పాటు పారదర్శకతను పెంచడం లక్ష్యంగా ప్రవేశపెట్టబడింది. అని చెబుతోంది. ప్రపంచీకరణ నేపథ్యంలో ఆర్థిక వనరుల రాకపోకలను మార్చివేసింది. అంతర్జాతీయ విరాళాలు అభివృద్ధి భాగస్వామ్యాలు ఇలా అన్నీ పెనవేసుకుని పోయాయి. ప్రపంచవ్యాప్తంగా విద్య, ఆరోగ్య సంరక్షణ, విపత్తు సహాయం, శాస్త్రీయ పరిశోధన, పర్యావరణ పరిరక్షణ సమాజ అభివృద్ధికి అనేక దేశాలు ఆర్థికంగా మద్దతు ఇస్తున్నాయి. ఇటువంటి సహకారాల వల్ల భారతదేశం (తరువాయి 2వ పేజీలో)

# టార్గెట్ లోకేష్...ఎందుకంటే ?

వైసీపీ తన వ్యూహం మార్చింది. ఇంతకాలం టీడీపీ అధినేత ముఖ్యమంత్రి చంద్రబాబునే ఎక్కువగా విమర్శిస్తూ వచ్చిన వైసీపీ ఇపుడు మంత్రి నారా లోకేష్ ని గట్టిగా టార్గెట్ చేసింది. నిజానికి లోకేష్ ని వైసీపీ టార్గెట్ చేయాల్సిన అవసరం లేదు, ఎందుకంటే ఆయన ముఖ్యమంత్రి కారు, విధానపరమైన నిర్ణయాలలో ఆయన భాగంగా బయటకు కనిపించేది లేదు, మరి ఎందుకు వైసీపీ లోకేష్ ని ఫోకస్ చేసింది అంటే అక్కడే అసలైన రాజకీయం ఉందని అంటున్నారు. లోకేష్ కూటమి ప్రభుత్వంలో మంత్రిగా ఉన్నా నిజానికి ఆయన ప్రాధాన్యత అంతకు మించి అని అంటున్నారు. ఆయన పార్టీలో ప్రభుత్వంలో చాలా ముఖ్యమైన స్థానంలో ఉన్నారు అన్నది ప్రచారంలో ఉన్న మాట. టీడీపీకి బలమైన ప్రత్యర్థిగా ఉన్న వైసీపీకి ఈ విషయాలు తెలియవని ఎవరూ అనుకోరు. అందుకే వైసీపీ తన స్ట్రాటజీ మార్చి లోకేష్ ని అందులో ఫిక్స్ చేసింది అని అంటున్నారు. లోకేష్ తోనే టీడీపీ ఫ్యూచర్ కానీ భవిష్యత్తు రాజకీయం కానీ సాగనుంది అన్నది పార్టీ జనాలకే కాదు, బయట జనాలకు కూడా అర్థం అయిన విషయం. అందుకే వైసీపీ కూడా ముందు జాగ్రత్తగా అన్నట్లు ముందర కాళ్ళకు బంధం వేస్తోంది అని అంటున్నారు. లోకేష్ ని వైసీపీ అనుకూల మీడియా కానీ సోషల్ మీడియా కానీ ముఖ్యమైన మంత్రిగా సంభోదిస్తూంటారు. అంటే ఆయన కీలకం అని చెప్పడమే అంటున్నారు. పార్టీలో లోకేష్ వర్కింగ్ ప్రెసిడెంట్ హోదాతో ఉన్నారు. అలా నిర్ణయాలలో ఆయన పాత్ర ఉంటుందని భావిస్తున్నారు. అదే విధంగా ప్రభుత్వంలో కూడా లోకేష్ పాత్ర ఎక్కువగానే ఉందని భావిస్తూ లోకేష్ ని వైసీపీ ఇపుడు బాగానే టార్గెట్ చేస్తోంది. మెగా డీఎస్సీ అక్రమాలు ఇవన్నీ వైసీపీ ఒక ప్రతిపక్ష రాజకీయ పార్టీగా చేయాల్సిన రాజకీయమే కావచ్చు. అయితే దానిని దీర్ఘ కాల నిరసనలు గా మార్చడం లోకేష్ ని ఏకంగా రాజీనామా చేయమనడం ద్వారా కార్నర్ చేయాలన్న ఎత్తుగడ కనిపిస్తోంది. ఆయన తన మంత్రిత్వ శాఖలో ఫెయిల్ అయ్యారని జనాలకు చెప్పడం ముఖ్యంగా నిరుద్యోగ యువతలో ఈ యువ మంత్రి మీద ఉన్న ఆశలు కానీ పెట్టుకున్న ఆకాంక్షలు కానీ దెబ్బ తీయాలన్న ఉద్దేశ్యం కూడా కనిపిస్తోంది అంటున్నారు. లోకేష్ ని ఇప్పటి నుంచే అంటే మంత్రిగా ఉన్నప్పుడే గట్టిగా ఫిక్స్ చేస్తే రేపటి రోజున ఈ వివాదాలు అన్నీ మరకలు మచ్చలుగా మార్చవచ్చు అన్న వ్యూహం కూడా ఉందని అంటున్నారు. ఇక వైసీపీకి మరో క్లారిటీ కూడా ఉంది. 2029 ముందో తరువాతనో టీడీపీ నుంచి అసలైన ప్రత్యర్థిగా నారా లోకేష్ ఉంటారని పూర్తిగా



అర్థం అయింది అని అంటున్నారు. చంద్రబాబుని ఇంతకాలం విమర్శిస్తూ వచ్చిన వైసీపీ అందుకే సడెన్ గా రూట్ మార్చి లోకేష్ వైపు తిరిగింది అని అంటున్నారు. లోకేష్ మంత్రిగా తన సామర్థ్యాన్ని సరిగ్గా వినియోగించుకోలేకపోయారు అన్నది జనాలకు తెలియచెప్పడం ద్వారా ఆయన ముఖ్యమంత్రి మెటీరియల్ గా ఎలా సూట్ అవుతారు అన్న ధర్మ సందేహాలను కూడా పంపించడమే పరమార్థం అని అంటున్నారు వైసీపీ అధినాయకత్వం నోట ఎపుడూ వచ్చే పేరు ఒక్కటే ఉంటుంది. అది చంద్రబాబు మాత్రమే. మిగిలిన వారిని ఎవరున్నా అసలు పట్టించుకోరు. కానీ కోరి మరీ లోకేష్ ని టార్గెట్ చేస్తున్నారు అంటేనే మ్యాటర్ వెనక వ్యూహం ఉందని అంటున్నారు. మరి వైసీపీ తన ప్రత్యర్థిగా లోకేష్ ని గుర్తించి ఆయనను డిఫెన్స్ లో పెట్టాలని చూస్తోంది. ఈ ఎత్తుకు పై ఎత్తు టీడీపీ ఏ విధంగా వేస్తుంది అన్నది చూడాల్సి ఉంది. మొత్తం మీద ఏపీ రాజకీయాల్లో అయితే ఒక క్లారిటీ వచ్చింది. రానున్న కాలంలో జగన్ వర్సెస్ లోకేష్ అన్నది ఇంతకు ఇంత గట్టిగానే పొలిటికల్ వార్ గా మారుతుందని అంటున్నారు. దానికి ప్రీ రిహార్సల్స్ గానే వీటిని చూడాలని అంటున్నారు.

## దళపతి విజయ్ సాహసోపేత నిర్ణయం.. 'తమిళ తాయ్ వాజ్తు'పై అసెంబ్లీలో తీర్మానం

తమిళనాడులో అధికారిక కార్యక్రమాలు, విద్యాసంస్థల్లో రాష్ట్ర గీతానికి అత్యున్నత ప్రాధాన్యతనిస్తూ ముఖ్యమంత్రి విజయ్ సంచలన నిర్ణయం తీసుకున్నారు. జాతీయ గీతం కంటే ముందే రాష్ట్ర గీతమైన 'తమిళ తాయ్ వాజ్తు'ను తప్పనిసరిగా ఆలపించాలని స్పష్టం చేస్తూ అసెంబ్లీలో తీర్మానాన్ని ప్రవేశపెట్టారు. ఈ తీర్మానానికి అసెంబ్లీలో అన్ని పార్టీల నుంచి ఏకగ్రీవ మద్దతు లభించింది. ఈ నిర్ణయం వెనుక బలమైన సాంస్కృతిక, చారిత్రక నేపథ్యం ఉందని చెబుతున్నారు. కేంద్ర హోంమంత్రిత్వ శాఖ ఇటీవల జారీ చేసిన మార్గదర్శకాల ప్రకారం.. అధికారిక వేడుకల్లో తొలుత వందేమాతరం గీతాన్ని, ఆ తర్వాత జాతీయ గీతం జన గణ మన ఆలపించాలని, రాష్ట్ర గీతాలను ఆ తర్వాతే ఉంచాలని సూచించిన నేపథ్యంలో తమిళనాడులో దీనిపై చర్చ చెలరేగింది. కొన్ని విశ్వవిద్యాలయాల స్నాతకోత్సవ వేడుకల్లో 'తమిళ తాయ్ వాజ్తు'కు మూడవ స్థానం కేటాయించడంపై తీవ్ర వ్యతిరేకత వ్యక్తమైంది. ఈ నేపథ్యంలో రాష్ట్ర సాంస్కృతిక, భాషా హక్కుల పరిరక్షణే లక్ష్యంగా సీఎం విజయ్ ఈ సాహసోపేతమైన నిర్ణయం తీసుకున్నారు. 'తమిళ తాయ్ వాజ్తు' గీతానికి సుదీర్ఘ చరిత్ర ఉంది. ఈ గీతాన్ని ప్రముఖ కవి మనోన్మయం సుందరం పిళ్లై 1891లో రచించిన ప్రఖ్యాత నాటకం 'మనోన్మయం' నుంచి స్వీకరించారు. తమిళనాడులో ప్రతి ప్రభుత్వ కార్యక్రమం ప్రారంభంలోనూ 'తమిళ తాయ్ వాజ్తు'ను మొదటిగా ఆలపించే సంప్రదాయాన్ని 1970లో అప్పటి సీఎం కరుణానిధి ప్రభుత్వం అధికారికంగా తీసుకువచ్చింది. దశాబ్దాల ఈ సంప్రదాయానికి కొనసాగింపుగా, గత డీఎంకే ప్రభుత్వం 2021 డిసెంబర్ 12న దీనికి అధికారికంగా 'రాష్ట్ర గీతం' హోదాను కల్పించింది. అసెంబ్లీలో ఈ తీర్మానాన్ని ప్రవేశపెడుతూ సీఎం విజయ్ ఉద్వేగభరితంగా ప్రసంగించారు. మన మాతృభాష మన కన్నతల్లి అంత పవిత్రమైనదని, తమిళం కేవలం ఒక భాష మాత్రమే కాదని, అది ప్రతి తమిళుడి ప్రాణం, భావోద్వేగం అని ఆయన పేర్కొన్నారు. తమిళనాడు గడ్డపై 'తమిళ



తాయ్ వాజ్తు'కు ఎప్పుడూ ప్రథమ స్థానమే దక్కాలని, దానికి మొదటి స్థానం ఇవ్వడం రాష్ట్ర హక్కు అని స్పష్టం చేశారు. ఈ అంశంపై రాజకీయాలకు అతీతంగా అధికార, ప్రతిపక్ష పార్టీల సభ్యులందరూ ఈ తీర్మానాన్ని బలపరచగా, సభ దీనిని ఏకగ్రీవంగా ఆమోదించింది. చాశ్రీంశీ =ఝుస - టెక్కీలారా... మీ వీసా పొడిగింపు పత్రాన్ని కంపెనీ హెచ్ఆర్‌కు పంపేముందు ఒకసారి దండం పెట్టుకోండి ఈ తాజా నిర్ణయంతో ఇకపై తమిళనాడులోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, విశ్వవిద్యాలయాలు, విద్యాసంస్థలు, ప్రభుత్వ రంగ సంస్థల అధికారిక కార్యక్రమాల్లో తొలుత 'తమిళ తాయ్ వాజ్తు', ఆ తర్వాతే జాతీయ గీతాలకు సంబంధించిన నిబంధనలు రాష్ట్ర ప్రభుత్వ పరిధిలో అమలవుతాయని స్పష్టమైంది. తమిళ అస్తిత్వం, భాషా గౌరవాన్ని కాపాడే దిశగా సీఎం విజయ్ తీసుకున్న ఈ నిర్ణయం దక్షిణాది రాష్ట్రాలపై కూడా ప్రభావం చూపే అవకాశం ఉందని పరిశీలకులు అభిప్రాయపడుతున్నారు.

## విద్యార్థుల భారీ నిరసనలు..

### జేపీఎస్సీ మాజీ ఛైర్మన్ ఖియాంగ్టే అరెస్టు..



రాంచీ: జార్ఖండ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ మాజీ ఛైర్మన్ ఎల్.ఖియాంగ్టేను ఆ రాష్ట్ర సీఐడీ అధికారులు అరెస్టు చేశారు. రాష్ట్రంలో అసెంబ్లీ ముట్టడికి పిలుపునిచ్చి విద్యార్థులు భారీగా ఆందోళన చేస్తున్న నేపథ్యంలో ఎల్.ఖియాంగ్టేను అదుపులోకి తీసుకున్నారు. ఈ సందర్భంగా జేపీఎస్సీ 14వ కంబైన్డ్ సివిల్ సర్వీసెస్ పరీక్షకు సంబంధించి ఆయనకు పలు కీలక ప్రశ్నలు సంధించారు. బ్లాక్‌లిస్ట్‌లో ఉన్న టీడీపీఎల్ కంపెనీని జేపీఎస్సీ 14వ పరీక్ష నిర్వహణకు ఎందుకు ఎంపిక చేశారని సీఐడీ అధికారులు ప్రశ్నించారు. అలాగే ఈ కేసుకు సంబంధించి మరికొన్ని కీలక అంశాలపై ఆయనను ప్రశ్నించినట్లు తెలుస్తోంది. ఇప్పటికే ఇదే కేసులో జేపీఎస్సీ మాజీ ఛైర్మన్‌ను పలుమార్లు విచారించిన సీఐడీ అధికారులు.. తాజాగా ఆయనను అరెస్టు చేశారు. కాగా, జార్ఖండ్ మాజీ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగానూ పనిచేసిన ఖియాంగ్టే.. 2026 జులై 22న జేపీఎస్సీ ఛైర్మన్ పదవికి రాజీనామా చేశారు. నిష్పక్షపాతంగా విచారణ జరిగేలా చూడటానికే తాను రాజీనామా చేసినట్లు అప్పట్లో ఆయన పేర్కొన్నారు. మరోవైపు, జేపీఎస్సీ, జేఎస్ఎస్సీ నియామక పరీక్షల ప్రక్రియలో అవకతవకలు, ఓఎంఆర్ షీట్ల లీకేజీలను వ్యతిరేకిస్తూ విద్యార్థులు 17 రోజులుగా ఆందోళన చేస్తున్నారు. ఈ క్రమంలో సోమవారం అసెంబ్లీ ముట్టడికి పిలుపునిచ్చారు. దీంతో జార్ఖండ్‌లో విద్యార్థులు, ఆయా పరీక్షలకు హాజరైన అభ్యర్థులు పెద్దఎత్తున ఆందోళనకు దిగారు. పరీక్షల నిర్వహణలో పారదర్శకత, జవాబుదారీతనం, స్వతంత్రంగా విచారణ జరపాలని డిమాండ్ చేస్తూ ర్యాలీ నిర్వహించారు. రాంచీలోని అసెంబ్లీ వైపు వేలాది మంది విద్యార్థులు దూసుకెళ్లడంతో వారిని అడ్డుకునేందుకు పోలీసులు వాటర్ కెనన్లు ప్రయోగించారు. అలాగే లాఠీఛార్జ్ చేయడంతో పలువురు విద్యార్థులు గాయపడ్డారు. మరోవైపు, రాంచీతో పాటు హజారీబాగ్, ధన్‌బాద్, బొకారో తదితర జిల్లాల్లోనూ విద్యార్థులు వీధుల్లోకి వచ్చి నిరసనలు తెలిపారు.

## సీటు బెల్ట్ పెట్టుకోని చిన్నారి..

### సర్వీస్‌ను రద్దు చేసిన విమానయాన సంస్థ..





ఓ చిన్నారి సీటు బెల్ట్ పెట్టుకోవడానికి నిరాకరించడంతో ఒక విమాన సర్వీసు రద్దయింది. దీంతో విమానంలోని మిగిలిన ప్రయాణికులు రాత్రంతా విమానాశ్రయంలోనే ఉండాల్సి వచ్చింది. కెనడాలో జరిగిన ఈ ఘటన ప్రస్తుతం చర్చనీయాంశంగా మారింది. ఆగస్టు 6న విక్టోరియా అంతర్జాతీయ విమానాశ్రయం నుంచి టొరంటోకు వెళ్లాల్సిన పోర్టర్ ఎయిర్‌లైన్స్ విమానం బయలుదేరేందుకు సిద్ధమైంది విమానం గేటు నుంచి కదిలి రన్‌వే వైపు వెళ్తున్న సమయంలో ఓ చిన్నారి పదే పదే తన సీటుపై నిలబడింది. చిన్నారిని సీటులో కూర్చోబెట్టి సీటు బెల్ట్ పెట్టేందుకు తల్లిదండ్రులు ప్రయత్నించారు. విమాన సిబ్బంది కూడా సహకరించారు. అయినప్పటికీ చిన్నారిని సురక్షితంగా సీటులో ఉంచడం సాధ్యం కాలేదు. ఆ చిన్నారి సీటులో సురక్షితంగా కూర్చోకుండా విమానాన్ని ముందుకు తీసుకెళ్లడం సాధ్యం కాదని సిబ్బంది భావించారు. దీంతో విమానం మళ్లీ టెర్మినల్‌కు తిరిగి వచ్చింది విమానం తిరిగి టెర్మినల్‌కు చేరుకున్న తర్వాత ఆ చిన్నారిని, తల్లిదండ్రులను విమానం నుంచి దించారు అయితే ఈ ప్రక్రియకు సమయం పట్టింది. అప్పటికే అర్ధరాత్రి 12.30 గంటలు దాటడంతో విక్టోరియా అంతర్జాతీయ విమానాశ్రయంలో రన్‌వేను మూసేశారు. ఫలితంగా విమానం ఆ రోజు ఇక బయలుదేరే అవకాశం లేకపోయింది. దీంతో విమానంలోని మిగిలిన ప్రయాణికులు కూడా విమానం నుంచి దిగాల్సి వచ్చింది. వారు రాత్రంతా విక్టోరియాలోనే ఉండిపోవాల్సి వచ్చింది. విమానాన్ని మరుసటి రోజుకు తిరిగి షెడ్యూల్ చేశారు. ప్రయాణికులకు కలిగిన అసౌకర్యానికి విమానయాన సంస్థ క్షమాపణలు చెప్పింది.

## వాళ్లు దోషులైనా లేదా అసమర్థులైనా అయ్యుండాలి: రాహుల్ గాంధీ

పార్లమెంటుకు విద్యార్థుల ర్యాలీ సందర్భంగా పోలీసు బలప్రయోగానికి దిగడంపై కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ మరోసారి విమర్శలు గుప్పించారు. ఈ ఉదంతంలో పాలకులు దోషులైనా లేదా అసమర్థులైనా అయ్యుండాలంటూ ఘాటు వ్యాఖ్యలు చేశారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా పోస్టు పెట్టారు. 'పెల్లెట్ గన్నులు, ముళ్లు ఉన్న బాటన్స్, టియర్ గ్యాస్.. వీటితో విద్యార్థులపై దాడులు జరిగాయి. శాంతియుతంగా ప్రశ్నలు అడిగిన వారిపై దాడులు జరిగాయి. యువతులను కూడా పోలీసులు కొట్టారు. పలువురికి ఎముకలు విరిగాయి. ప్రశ్నలు అడిగిన వారితో మోదీ ప్రభుత్వం అనాగరికంగా వ్యవహరించింది' 'పార్లమెంటు సమావేశాలు 20 రోజులుగా జరుగుతున్నా హోం మంత్రి సభకు రాలేదు. విద్యార్థులపై బలప్రయోగంపై చర్చించేందుకు ప్రతిపక్షం ప్రవేశపెట్టిన ప్రతి తీర్మానం తిరస్కరణకు గురైంది. ఈ మౌనం నిర్లక్ష్యమో మరొకటో కాదు.. అక్కడ జరిగిన హింసకు ఆమోదం. వాళ్లు దోషులైనా అయ్యుండాలి లేదా అసమర్థులైనా అయ్యుండాలి. సుప్రీం కోర్టు పర్యవేక్షణలో ఈ ఉదంతంపై దర్యాప్తు జరగాలని మేము డిమాండ్ చేస్తున్నాము. అప్పటివరకూ మా పోరాటం ఆగదు' అని ఎక్స్ వేదికగా రాహుల్ గాంధీ స్పష్టం చేశారు.



# ప్లాస్టిక్ వద్దు - మట్టే ముద్దు

ప్లాస్టిక్ మహమ్మారి మన నిత్యజీవితంలో సర్వసాధారణమైపోయింది. ఉదయం పాల ప్యాకెట్‌తో మొదలయ్యే మన దినచర్యలో ప్రథమస్థానం ప్లాస్టిక్‌దే. కిరాణా సరుకులు, షాంపు ప్యాకెట్స్, క్యారీ బ్యాగ్స్ ఇలా ఒకటేమిటి ప్రతీదీ కూడా ప్లాస్టిక్‌లోనే వినియోగిస్తున్నాము. ఈ ప్లాస్టిక్ ఎంతో ప్రమాదకారి అని తెలిసినా కూడా దీని వినియోగం ఏ మాత్రం తగ్గడం లేదు. ప్లాస్టిక్‌కి ప్రత్యామ్నాయంగా పేపరు ప్లేట్లు, గ్లాసులు, గుడ్డ సంచులు వాడాలని ప్రభుత్వం ఆదేశిస్తున్నా పూర్తిగా మాత్రం అమలు కావడం లేదు. తమిళనాడులో రాజగోపాలన్ వాసుదేవన్ అనే ప్రొఫెసర్ ప్లాస్టిక్ వ్యర్థాలతో లక్ష కిలోమీటర్ల మేర స్థిరమైన రోడ్ నిర్మించే ప్రతిపాదన తీసుకువచ్చి దాన్ని అమలు పరిచే విధంగా కృషి చేసి అటు ఎన్విరాన్‌మెంటల్ హీరోగా ప్రజల ప్రశంసలను అందుకోవడమే కాకుండా ఇటు పద్మశ్రీ అవార్డును కూడా అందుకున్నారు. మధురై త్యాగరాయనగర్ కెమిస్ట్రీ ప్రొఫెసర్‌గా వర్క్ చేస్తున్న రాజగోపాలన్ వాసుదేవన్ తమిళ ప్రజలందరూ ఇండియా ప్లాస్టిక్ మేన్‌గా పిలుచుకుంటున్నారు. ప్లాస్టిక్ వ్యర్థాలను ఉపయోగించి వాసుదేవన్ వేయించి రోడ్డు వర్షాలకు తట్టుకుని దీర్ఘకాలం నిలుస్తాయని, దీనివలన వృధా ఖర్చు తగ్గుతుందని ఆయన తెలియజేసారు. తమిళనాడులోని మధురైని మిగిలిన రాష్ట్రాలు కూడా ఆదర్శంగా తీసుకుని ఇదే విధంగా ప్లాస్టిక్ రోడ్లను నిర్మిస్తే బావుతుంటుంది కేంద్ర ప్రభుత్వం దీనిపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలి. ఒక ప్రక్క ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గిస్తూనే మరో ప్రక్క ప్రస్తుతం వున్న ప్లాస్టిక్ వ్యర్థాలతో ఈ విధంగా రోడ్ల నిర్మాణం చేసే విధంగా ప్రయత్నాలు ముమ్మరం చేయాలి. దానివలన కాలుష్యం తగ్గి స్వచ్ఛమైన గాలి, నీరు ప్రజలకు దొరుకుతాయి. ప్లాస్టిక్ నిర్మూలిస్తాం, ప్లాస్టిక్ రహిత సమాజాన్ని నిర్మిద్దాం అంటూ స్లోగన్ వ్రాయడం కాదు అది అమలు పరిచేందుకు తగిన కృషి ప్రభుత్వం చేయాలి. ప్లాస్టిక్‌కి ప్రత్యామ్నాయంగా మట్టి పాత్రలకు స్థానం కల్పించి మట్టి పాత్రలు తయారు చేసే వారిని ప్రోత్సహిస్తూ వారు తయారు చేసిన పాత్రలకు మంచి గిట్టుబాటు ధరలు కల్పిస్తూ వారిని ఉత్తేజితులను చేయాలి. ప్రజలు కూడా మట్టిపాత్రల ఆవశ్యకతను గుర్తించేలా వారిని జాగృతి పరచాలి. మట్టిపాత్రల వాడకం చిన్నతనమని భావించే ప్రజల మనోభావాలలో మార్పు రావాలి. ప్లాస్టిక్ పాత్రలు ప్రాణాంతకమని, మట్టిపాత్రలు మహద్భాగ్యమనే నిజాన్ని వారు గుర్తించాలి. ఆ విధంగా ప్రజలలో మార్పు తెచ్చేందుకు ప్రజలను మీడియా ద్వారా, పత్రికల ద్వారా వారిలో మార్పు తీసుకురావాలి. మన పూర్వీకులు మట్టిపాత్రలనే విరివిగా ఉపయోగించేవారు అందువలననే వారు ఆరోగ్యంగా ఉండేవారనే విషయాన్ని నేటి తరం వారు గ్రహిస్తే మంచిది.



- గొర్రెల సత్యవతి, సెల్: 9492387819

# ఎఫ్‌సీఆర్‌ఏ బిల్లు నెగ్గుతుందా...

(1వ పేజీ తరువాయి) కూడా ఇప్పటికే ఎంతగానో ప్రయోజనం పొందింది. దేశ సామాజిక, ఆర్థిక అభివృద్ధికి దోహదపడే కార్యకలాపాల కోసం వేలాది సంస్థలు విదేశీ విరాళాలను అందుకున్నాయి. అయితే విదేశీ విరాళాల విషయంలో పెద్ద ఎత్తున వచ్చే అవకాశాలతో పాటు దేశాల సరిహద్దుల మీదుగా జరిగే ఆర్థిక విరాళాల వ్యవహారాలు సైతం పారదర్శకంగా జవాబుదారీగా ఉండేలా చూడాల్సిన అవసరాన్ని ప్రపంచవ్యాప్తంగా ప్రభుత్వాలు గుర్తిస్తున్నాయి. అందుకే అనేక ప్రజాస్వామ్య దేశాలలో విదేశీ ఆర్థిక ప్రవాహాల నియంత్రణ అన్నది జరుగుతోంది. ఈ క్రమంలోనే విదేశీ విరాళాల నియంత్రణ చట్టాన్ని దాని విస్తృత అంతర్జాతీయ నేపథ్యంలో అర్థం చేసుకోవాలి. చట్టబద్ధమైన స్వచ్ఛంద కార్యకలాపాలను పరిమితం చేయడానికి బదులుగా ఈ చట్టం నిజమైన అంతర్జాతీయ సహకారానికి వీలు కల్పించే ఒక చట్టపరమైన చట్రాన్ని అందిస్తుందని కేంద్రం చెబుతోంది. అదే సమయంలో, విదేశీ విరాళాలు భారత చట్టానికి అనుగుణంగా స్వీకరించబడతాయని అలాగే వినియోగించబడతాయని లెక్కించబడతాయని కూడా ఈ చట్టం చెబుతోంది. విదేశీ విరాళాల నియంత్రణ చట్టం అనేది భారతీయ వ్యక్తులు సంఘాలు స్వచ్ఛంద సంస్థలు ట్రస్టులు కంపెనీలు భారతదేశం వెలుపల ఉన్న మూలం నుండి వారికి పంపబడిన డబ్బు, సెక్యూరిటీలు వస్తువులను ఎలా స్వీకరించవచ్చు ఎలా ఉపయోగించవచ్చు అనే దానిని నియంత్రించే చట్టం. దీనిని హోం వ్యవహారాల మంత్రిత్వ శాఖ నిర్వహిస్తుంది.

# ప్రతి పోలీస్ స్టేషన్‌కు న్యాయవాదిని నియమించాలి

**మేడా శ్రీనివాస్**



రాజమహేంద్రవరం, ఆగస్టు 10, జి ఎస్ బి వార్త: ప్రతి పోలీస్ స్టేషన్‌కు క్రిమినల్ కేసుల్లో అనుభవం ఉన్న న్యాయవాదిని నియమించాలని, ప్రతి తహసీల్దార్ కార్యాలయంలో అంతర్గత రెవెన్యూ పోలీస్ విభాగాన్ని ఏర్పాటు చేయాలని రాష్ట్రీయ ప్రజా కాంగ్రెస్ అధ్యక్షులు మేడా శ్రీనివాస్ ప్రభుత్వాన్ని కోరారు. ప్రతి జిల్లాలో మానవ హక్కుల సంఘాన్ని ఏర్పాటు చేసి పౌర హక్కులు, పౌర సేవలను చట్టబద్ధంగా అమలు చేయాలని సూచించారు. రాజమహేంద్రవరం లోని ఆర్పీసీ ప్రధాన కార్యాలయంలో జరిగిన పార్టీ వారాంతపు సమావేశంలో ఆయన మాట్లాడుతూ పోలీస్, రెవెన్యూ శాఖలపై ప్రజల్లో వ్యతిరేకత పెరుగుతోందని అన్నారు. ఫిర్యాదులకు సంబంధం లేని సెక్షన్లు నమోదు చేయడం, కేసుల తీవ్రతను ఇష్టానుసారం మార్చడం వల్ల బాధితులకు అన్యాయం జరుగుతోందని ఆరోపించారు. ప్రతి పోలీస్ స్టేషన్‌కు న్యాయవాది: క్రిమినల్ కేసుల్లో కనీసం పదేళ్ల అనుభవం ఉన్న న్యాయవాదిని ప్రత్యేక అధికారాలతో ప్రతి పోలీస్ స్టేషన్‌కు నియమిస్తే నేర పరిశోధనలో తప్పిదాలు తగ్గి, కేసులు న్యాయస్థానాల్లో బలంగా నిలబడే అవకాశం ఉంటుందని మేడా శ్రీనివాస్ సూచించారు.

రెవెన్యూ కార్యాలయాల్లో అంతర్గత పోలీస్ విభాగం: భూ రికార్డుల మార్పులు, ఆస్తి వివాదాలు, అధికార దుర్వినియోగంపై ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన అన్నారు. భూ హక్కుల పరిరక్షణ కోసం ప్రతి తహసీల్దార్ కార్యాలయంలో అంతర్గత రెవెన్యూ పోలీస్ విభాగాన్ని ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.

ప్రతి జిల్లాలో మానవ హక్కుల సంఘం: మానవ హక్కుల పరిరక్షణకు ప్రతి జిల్లా కేంద్రంలో ప్రత్యేక సంఘాన్ని ఏర్పాటు చేసి, బాధితులకు త్వరితగతిన న్యాయం అందేలా అధికారాలు కల్పించాలని కోరారు. ప్రస్తుత వ్యవస్థలో బాధితుల ఫిర్యాదులు పరిష్కారం కాకుండా కాలయాపనకు గురవుతున్నాయని విమర్శించారు.

ప్రభుత్వ కార్యాలయాల్లో పౌర సేవలు అవినీతి, అధికార దుర్వినియోగానికి గురికాకుండా కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన అన్నారు. చట్టబద్ధమైన పాలన కోసం రాజకీయ వ్యవస్థలో మార్పు అవసరమని, ప్రజలు నూతన రాజకీయ మార్పును కోరుకుంటున్నారని పేర్కొన్నారు.

# తంటికొండ లో సమస్యలు పరిష్కరించాలని ఎమ్మెల్యేకు వినతి



గోకవరంఆగస్టు 10 జి ఎస్ బి వార్త : ఆగస్టు 9వ తారీకు తంటికొండ గ్రామంలో జరిగినటువంటి రచ్చబండ కార్యక్రమంలో ప్రజా సమస్యలపై ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ గారికి వినతి పత్రం ఇచ్చిన ట్లు ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ విభాగ ప్రధాన కార్యదర్శి కాకినాడ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు కొండ శ్రీను తెలిపారు తంటి కొండ గ్రామంలో సమస్యలు ఎప్పటినుంచో ఉన్నాయన్నారు పెండింగ్లో ఉన్న జగనన్న ఇళ్ల స్థలాలుకు ప ట్టలు ఇచ్చారండి స్థలం చూపించలేదని వెంటనే స్థలములు చూపించాలి ప్రజలు చాలా ఇబ్బంది పడుతున్నారని ఎమ్మెల్యేకు వివరించారు అలాగే సాయిబాబా వాటర్ రావడం లేదన్నారు చాలామందివి తంతువులు వృద్ధులకు పెన్షన్ లేదు ఈ ప్రభుత్వం వచ్చిన రెండు సంవత్సరాలు కాలంలో ఒక పెన్షన్ మంజూరు కాలేదు త్వరగా రిత న్సపెన్షన్లు మంజూరు చేయాలని అలాగే ఇప్పుడు నుంచి ఇల్లు కట్టుకున్న లబ్ధిదారులకు బిల్లు రాలేదు బిల్లు ఇప్పించాలని తంటికొండ సంజయ్ నగర్ ఎస్సీ పేటలో డ్రైనేజీ లేవు డ్రైనేజీలు అంబేద్కర్ బొమ్మ దగ్గర నుంచి చివరకు ఉన్న మెయిన్ రోడ్డు డ్రైనేజీ లేక తోరలు విరిగిపోయి రోడ్డు పాడైపోయిందని ఆ రోడ్డు వేయించాలని ఈ ఐదు సమస్యలపై గౌరవ శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ గారి స్పందించి వెంటనే ఈ తంటికొండ కి ఈ సమస్యలు తీర్చాలని ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ తరపున కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర విభాగ ఎస్సీ డిపార్ట్మెంట్ ప్రధాన కార్యదర్శి కాకినాడ జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు జగ్గంపేట నియోజకవర్గ కోఆర్డినేషన్ కమిటీ సభ్యులు గౌరవ శాసనసభ్యులకు వివరించారు శాసనసభ్యులు సానుకూలంగా స్పందించారని ఈ పత్రికా ప్రకటనలో కొండ శ్రీను వివరించారు

# మండల పరిషత్ సర్వసభ్య సమావేశం



గోకవరం ఆగస్టు 10 జి ఎస్ బి వార్త : గోకవరం మండల పరిషత్ చిట్ట చివరి సర్వసభ్య సమావేశం మంగళవారం నిర్వహించినట్లు మండల పరిషత్ అధ్యక్షురాలు సు శీకర శ్రీవల్లి వీరబాబు తెలిపారు కావున ఈ సమావేశానికి మండలంలోని అన్ని శాఖల అధికారులు మండలంలోని గ్రామాల ఎంపీటీసీలు సర్పంచులు హాజరుకావాలని ఆమె విజ్ఞప్తి చేశారు గోక వ రం లోని మండల పరిషత్ కార్యాలయ సమావేశం మందిరం లో మండల సమావేశం జరుగుతుందని ఆమెతెలియజేశారు

# మెడికో ప్రియాంక కుటుంబానికి రూ.20 లక్షల సాయం

## బాధిత కుటుంబానికి పూర్తి అండగా ఉంటామని ప్రభుత్వ భరోసా



రాజమహేంద్రవరం, ఆగస్టు 10, జి ఎస్ బి వార్త : రాజమండ్రిలో కారు ఢీకొట్టిన ఘటనలో మృతి చెందిన వైద్య విద్యార్థిని ప్రియాంక కుటుంబానికి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు రూ. 20 లక్షల ఆర్థిక సహాయం ప్రకటించారు. ఆమె మరణ వార్త తనను తీవ్రంగా కలచివేసిందని, ఈ ఘటన అత్యంత విషాదకరమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఆదివారం జిల్లా అధికారులతో నిర్వహించిన టెలీకాన్ఫరెన్స్‌లో ఆయన ఈ మేరకు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ.. ప్రియాంక కుటుంబానికి ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. బాధిత కుటుంబానికి తక్షణమే రూ. 20 లక్షల సహాయం అందించాలని అధికారులను ఆదేశించారు. ఈ ఘటనపై తాను ఇప్పటికే జిల్లా అధికారులతో సమీక్షించానని గుర్తుచేశారు. ప్రమాదానికి కారణమైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని, వారికి కఠిన శిక్ష పడేలా చూడాలని స్పష్టం చేశారు. ఈ కేసులో నిందితులను ఇప్పటికే అరెస్ట్ చేసి జైలుకు పంపినట్టు తూర్పుగోదావరి జిల్లా ఎస్పీ నరసింహ కిశోర్ వివరించారు. దీనిపై స్పందించిన సీఎం, నిర్లక్ష్యంగా వ్యవహరించి ఒక నిండు ప్రాణాన్ని బలిగొన్న వారికి కఠిన శిక్ష పడేలా బలమైన సెక్షన్లు నమోదు చేయాలని సూచించారు. రాజమండ్రిలో ఆగస్టు 3న కొందరు యువకులు వేగంగా నడుపుతున్న కారు ఢీకొని వైద్య విద్యార్థిని ప్రియాంక తీవ్రంగా గాయపడడం తెలిసిందే. తొలుత రాజమండ్రిలోనే ఆమెకు చికిత్స అందించినప్పటికీ, మెరుగైన వైద్యం కోసం కుటుంబ సభ్యులు హైదరాబాద్‌కు తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ ఆమె కన్నుమూసింది.

# వద్దిపర్రు గ్రామంలో పట్టాదారు పాసుపుస్తకాల పంపిణీ



ఆత్రేయపురం (జీఎస్బి వార్త) ఆగస్టు 10 : రైతులకు ఖచ్చితమైన, సక్రమమైన పాసుపుస్తకాలు అందించడమే లక్ష్యంగా ప్రధాని మోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ల నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం బృహత్తరమైన కార్యక్రమాన్ని చేపట్టిందన్నారు. ఆత్రేయపురం మండలం వద్దిపర్రు గ్రామంలో సోమవారం రైతులకు పట్టాదారు పాసుపుస్తకాలు పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వంలో చేసిన తప్పులతడక రీసర్వే వల్ల తమ భూముల వివరాల్లో పేర్లు, సర్వే నంబర్లు, విస్తీర్ణం వంటి అంశాల్లో జరిగిన తప్పులతో అనేక మంది రైతులు ఇబ్బందులు ఎదుర్కొన్నారని పేర్కొన్నారు. రైతుల కోసం, రైతుల హక్కుల కోసం కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ప్రతి నెల రెండవ తేదీ నుంచి తొమ్మిదవ తేదీ వరకు గతంలో దొర్లిన తప్పులతడక రికార్డులను సరిచేసి రైతులకు రాజముద్రతో కూడిన పాసు పుస్తకాలను పంపిణీ చేస్తున్నామన్నారు. వైసీపీ ప్రభుత్వంలో ఆ పార్టీ రంగులతో, జగన్ ఫోటోలతో పాస్ పుస్తకాలు ఇచ్చారని, సర్వే రాళ్లపై ఫోటోల కోసం కోట్లాది రూపాయల ప్రజాధనాన్ని వృధా చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వం ఇస్తున్న పాస్ పుస్తకాలు స్వచ్ఛమైన తెలుగు భాషలో, ప్రభుత్వ రాజముద్రతో, క్యూఆర్ కోడ్ తో, భూమి యొక్క కొలతలు సమగ్రంగా చూపిస్తూ ఉంటుందన్నారు. క్యూఆర్ కోడ్ ను స్కాన్ చేస్తే నేరుగా వారి భూమి వివరాలు తెలియడంతో పాటు, ఆ భూమి ఎక్కడ ఉందో కూడా తెలుసుకోవచ్చన్నారు. వద్దుపర్రు గ్రామంలో ప్రభుత్వ భూమి 589 ఎకరాలు ఉంటే, దేవస్థానం భూమి 20 ఎకరాలు ఉందని, గ్రామ కంఠం 17 ఎకరాలు ఉందని తెలిపారు. లేఅవుట్లో కూడా 324 స్థలాలు ఉన్నాయని తెలియజేశారు. రైతులకు అన్ని విధాలా మేలు చేయడమే తమ లక్ష్యం అన్నారు.

# రైతన్నా మీ కోసం సార్వాలో ఎల్ నీనో ను ఎదుర్కొందాం



గోకవరం ఆగస్టు 10 జి ఎస్ బి వార్త : జిల్లాలో ప్రస్తుత ఎల్ నీనో పరిస్థితులలో అడపాదడపా వర్షాలు, అధిక ఉష్ణోగ్రతలకు సార్వా వరి పంటలో చీడపీడలు ఎక్కువ అయ్యే అవకాశం ఉందని, రైతులు తగిన సస్య రక్షణ చర్యలు చేపట్టాలని వ్యవసాయ శాఖ కమీషనరేట్ డి డి ఎ అద్దాల పార్వతి రైతులకు తెలిపారు. సోమవారం గోకవరం మండలం రంప ఎర్రవరం గ్రామంలో రైతు సేవా కేంద్రం వద్ద రైతు శిక్షణ కార్యక్రమంలో పాల్గొని, పలు పంటల్లో ఎల్ నీనో పరిస్థితి పై విశ్లేషణ, ఎదుర్కొనే పద్ధతులు వివరించారు. ఈ కార్యక్రమంనకు కోరుకొండ ఏడిఏ దేవరకొండ శ్రీనివాసరావు అధ్యక్షత వహించగా, జిల్లా ఏరువాక కేంద్రం కోఆర్డినేటర్ డా. చల్లా వెంకట నరసింహరావు, శాస్త్రవేత్తలు మానుకొండ శ్రీనివాస్, భవాని ప్రసాద్, ప్రవీణ, భువనేశ్వరి, ఆనంద్, అప్పారావు హాజరైనారు. వ్యవసాయ అధికారి పి. రాజ రాజేశ్వరి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. వి ఏ ఏ లు, నీటి సంఘం చైర్మన్ ఉంగరాల రాము, అభ్యుదయ రైతులు తదితరులు పాల్గొన్నారు. జిల్లా ఏరువాక కేంద్రం కోఆర్డినేటర్ డా. చల్లా వెంకట నరసింహ రావు మాట్లాడుతూ, ఎల్ నీనో వర్షాభావ పరిస్థితి కి వరిలో ఆకునల్లి ఆశించి, ఆకులు ఎర్రబడితే, నివారణకు నీటిలో కరిగే గంధకం 3.0 మి. గ్రా . / లీటర్ నీటి కి కలిపి పిచికారీ చేయాలన్నారు. ఎల్ నీనో కి పాటించ వలసిన జాగ్రత్తలు తెలిపారు. డా. భవాని ప్రసాద్ మాట్లాడుతూ, ఎల్ నీనో పరిస్థితులకు అనువైన రకాల ఎంపిక గురించి తెలిపారు. డా. భువనేశ్వరి మాట్లాడుతూ వరి పంటలో ఎండాకు తెగులు సోకినట్లయితే, పాత నీటిని తీసి, ఆరగట్టి, తిరిగి నీరు పెట్టాలి. నత్రజని ఎరువుల వాడకం తాత్కాలికశీగా ఆపివేయాలి, మ్యూరేట్ ఆఫ్ పొటాష్ ఎకరాకు 20 కిలోలు వేయాలి. తెగులు ఉధృతి ఎక్కువగా ఉంటే, కాపర్ హైడ్రాక్సయిడ్ 2.0 గ్రా / లీటర్ నీటికి కలిపి పిచికారీ చేయాలని తెలిపారు. గడ్డి దుబ్బు తెగులు లేదా కాండం కుళ్ళు తెగులు కనిపిస్తే, నివారణకు టెబ్యూకోనజోల్ 2.0 మి. లీ./ లీటర్ నీటికి కలిపి పిచికారీ చేయాలని సూచించారు. డా. ఏ. ఆనంద్ మాట్లాడుతూ, వరి పంట లో మొవ్వు పురుగు నివారణకు, కార్టాప్ హైడ్రోక్లోరైడ్ 2.0 గ్రా లేదా క్లోరంట్రనిలిప్రోల్ 0.3 గ్రా లేదా క్లోరిపైరిఫాస్ 2.5 మి. లీ. లీటర్ నీటి కి కలిపి పిచికారీ చేయాలన్నారు. డా మానుకొండ శ్రీనివాస్ వరిలో నీరు, ఎరువుల యాజమాన్యం గురించి రైతులకు విపులంగా వివరించారు. రైతు శిక్షణ కార్యక్రమంలో ఎ డి ఎ శ్రీనివాస రావు మాట్లాడుతూ, ఎల్ నీనో నేపథ్యంలో వ్యవసాయ శాఖ చేపడుతున్న పంటల వికేంద్రీకరణ, యాప్ ద్వారా ఎరువుల కొనుగోలు, ప్రకృతి వ్యవసాయం గురించి రైతులకు వివరించారు. ఈ క్రాపింగ్, పంటల బీమా గురించి వివరించారు. అనంతరం రైతులు అడిగిన పలు సందేహాలకు శాస్త్రవేత్తలు పరిష్కారము తెలియజేసారు

# హాస్టల్కు దోమతెరలు పంపిణీ



గోకవరం ఆగస్టు 9 జిఎస్బి వార్త గోకవరం మండలం నందుగల సాంఘిక సంక్షేమ హాస్టల్స్ నందు దోమతెరల పంపిణీ కార్యక్రమం జరిగినట్లు జి. కొత్తపల్లి పి. హెచ్. సి వైద్యులు డా. తిరన్ తెలిపారు. మండలం లో గోకవరం సంఘిక సంక్షేమ హాస్టల్ సంజీవయ్యానగర్, ఎస్. టి. పోస్టుమెట్రిక్ బాలుర మరియు బాలికల హాస్టల్, వీరలంకపల్లి నందుగల డా. బి. ఆర్. అంబేద్కర్ గురుకుల వసతిగృహము, కామరాజుపేట సాంఘీక సంక్షేమ బాలికల హాస్టల్, మరియు భూపతిపాలెం గురుకుల వసతి గృహము మల్లవరం నకు దోమతెరల పంపిణీ జరిగినట్లు ఆయన తెలిపారు. హాస్టల్స్ నందు విద్యార్థినీ విద్యార్థులు ఈ దోమతెరలు వాడుట వల్ల దోమకాటు బారిన పడకుండా రక్షిశీనుచకొనవచ్చునని తద్వారా సీజనల్ జ్వరాలైన మలేరియా డెంగ్యూ బారిన పడకుండా రక్షణ కల్పించుకొనుటకు ఉపయోగపడునని తెలిపారు. స్థానిక సంజీవయ్య నగర్ నందు గల సాంఘిక సంక్షేమ హాస్టల్ నందు పిల్లలకు ఏవిధంగా తెరలు వాడాలో వైద్య సిబ్బంది డిమాన్ స్ట్రేషన్ చేసి చూపించారు. ఈ పంపిణీ కార్యక్రమం లో ఎమ్. పి. హెచ్. ఏ లు పవన్, రమణ, ఆచారి, నాగేశ్వరావు లు పాల్గొన్నారు.

# తల్లికి వందనం ఇచ్చిన ఘనత కూటమి ప్రభుత్వానిదే

## ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమంలో ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ



గోకవరం / ఆగస్టు 10 జిస్ బి వార్త : ఒకే కుటుంబంలో ఎంతమంది పిల్లలు చదువుతున్నప్పటికీ అందరికీ తల్లికి వందనం ఇచ్చిన ఘనత కూటమి ప్రభుత్వానిదని ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ అన్నారు. ప్రజల్లో ఉన్న నమ్మకాన్ని వమ్ము చేయకుండా, ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడానికి ప్రభుత్వం శక్తివంచన లేకుండా కృషి చేస్తోందన్నారు..గోకవరం మండలం తంటికొండ గ్రామంలో నిర్వహించిన ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమంలో భాగంగా జ్యోతుల నెహ్రూ పాల్గొన్నారు. ఎమ్మెల్యే తో పాటుగా జగ్గంపేట బిజెపి బి ఎల్ ఏ 1 విశ్వ హిందూ పరిరక్షణ రామసేన అధ్యక్షులు కంబాల శ్రీనివాసరావు పాల్గొన్నారు ఈ సందర్భంగా గ్రామంలో ఇంటింటికీ వెళ్లి ఎమ్మెల్యే ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం రచ్చబండ కార్యక్రమం ఏర్పాటు చేసి ప్రజల సమస్యలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ మాట్లాడుతూ... ప్రజా సమస్యలను పరిష్కరించడమే ప్రభుత్వ ధ్యేయమని సూపర్ సిక్స్ పథకాలతో పాటు ఇతర సంక్షేమ పథకాల అమలును పకడ్బందీగా చేస్తామని ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలన్నింటినీ పరిష్కరిస్తామని భరోసా ఇచ్చారు. రెండోసారి కూటమి ప్రభుత్వం ఏర్పడి ప్రజల సంక్షేమే లక్ష్యంగా సూపర్ సిక్స్ పథకాలను సమర్థవంతంగా అమలు చేస్తోందని ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి కన్నబాబు, జగ్గంపేట మార్కెట్ అభివృద్ధి కమిటీ చైర్మన్ అడపా భరత్ కుమార్, సూరంపాలెం ప్రాజెక్టు చైర్మన్ ఉంగరాల రాము,గోకవరం సొసైటీ మాజీ చైర్మన్ దాసరి తమ్మన్న దొర,మండల పార్టీ అధ్యక్షులు పిల్ల చంటిబాబు, బద్దిరెడ్డి అచ్చన్న దొర, క్లస్టర్ ఇంచార్జ్ బద్దిరెడ్డిబాబి, టిడిపి మండల నాయకులు దాసరి సీతారామకృష్ణ,క్లస్టర్ ఇంచార్జ్ పురం శెట్టి శివాజీ ,నియోజవర్గ అభివృద్ధి కమిటీ సభ్యులు బత్తుల సత్తిబాబు,గళ్ళ రాము,మండిగ గంగాధర్, నాగం వెంకటపతి,గంటిపూడి శ్రీధర్, చింతల నాగు ఎస్ బాబు,గుండా శివ, ఆచంట రాజు, దిండి రాజు తదితరులు పాల్గొన్నారు.

# తంటికొండలో మహాత్మా గాంధీ విగ్రహాన్ని ఆవిష్కరించిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ

## విగ్రహ స్థాపకులు దాసరి సీతారామకృష్ణ ను అభినందించిన ఎమ్మెల్యే నెహ్రూ

గోకవరం ఆగస్టు 10 జి ఎస్ బి వార్త : భారత దేశానికి తన అహింస మార్గం ద్వారా స్వాతంత్రం తెచ్చినటువంటి మహానుభావుడు, భారతరత్న జాతిపిత అయినటువంటి మోహన్ దాస్ కరమ్ చంద్ గాంధీ విగ్రహాన్ని ఎమ్మెల్యే టిటిడి బోర్డు మెంబర్, టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు జ్యోతుల నెహ్రూ ఆవిష్కరించారు. టిడిపి మండల నాయకులు, గోకవరం మాజీ ఎంపీపీ డివివి సూర్య నారాయణ ( డబల్ మీసాలు )తనయుడు సీతారామకృష్ణ స్థాపించినటువంటి విగ్రహాన్ని ఆదివారం నాడు ఎమ్మెల్యే ఆవిష్కరించారు.. భారత జాతిపిత అయినటువంటి మహాత్మా గాంధీ విగ్రహాన్ని స్థాపించిన సీతారామకృష్ణ ఎమ్మెల్యే నెహ్రూ అభినందించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి కన్నబాబు, జగ్గంపేట మార్కెట్ అభివృద్ధి కమిటీ చైర్మన్ అడపా భరత్ కుమార్, సూరంపాలెం ప్రాజెక్టు చైర్మన్ ఉంగరాల రాము,గోకవరం సొసైటీ మాజీ చైర్మన్ దాసరి తమ్మన్న దొర,మండల పార్టీ అధ్యక్షులు పిల్ల చంటిబాబు, బద్దిరెడ్డి అచ్చన్న దొర, క్లస్టర్ ఇంచార్జ్ బద్దిరెడ్డిబాబి, క్లస్టర్ ఇంచార్జ్ పురం శెట్టి శివాజీ , నియోజవర్గ నాయకులు ఉంగరాల గణేష్,నియోజవర్గ అభివృద్ధి కమిటీ సభ్యులు బత్తుల సత్తిబాబు,గళ్ళ రాము,మండిగ గంగాధర్, అల్లాడఅల్లాడ అరుణ,నాగం వెంకటపతి,గంటిపూడి శ్రీధర్, చింతల నాగు ఎస్ బాబు,గుండా శివ, ఆచంట రాజు, దిండి రాజు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి పోటీలకు కాపవరం విద్యార్థిని



బిక్కవోలు ఆగస్టు 10 (జి ఎస్ బి వార్త ) : బాల్ బ్యాడ్మింటన్ లో రాష్ట్రస్థాయి పోటీలకు బిక్కవోలు మండలం కాపవరం ఉన్నత పాఠశాల విద్యార్థిని తలారి జెస్సి ఎంపిక కాబడినదని ప్రధానోపాధ్యాయులు పి. గోపాలకృష్ణారావు తెలియజేశారు. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బాల్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అన్నవరంలో జరిగిన పోటీలలో అండర్ 16 విభాగంలో జెస్సి ఎంపిక అయినట్లు తెలిపారు. ఈమె వచ్చే నెల 11 ,12, 13 తేదీల్లో మార్కాపురంలో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటుంది. ఇంత చక్కని ప్రతిభ కనబరిచిన జెస్సీ ని, గ్రామీణ స్థాయి విద్యార్థినిని రాష్ట్రస్థాయి పోటీలకు వెళ్ళుటలో మెరుగైన శిక్షణ ఇచ్చిన వ్యాయామ ఉపాధ్యాయుడు చైతన్య ను అనపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, గ్రామ పెద్దలు, ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయ సిబ్బంది అభినందించారు.

# ఏజెన్సీ మారుమూల గ్రామాలకు మౌలిక వసతులు కల్పించాలి



రంపచోడవరం,ఆగస్టు 10 జి ఎస్ బి వార్త : పోలవరం జిల్లా,రంపచోడవరం నియోజకవర్గం,రంపచోడవరం ఐటీడీఏ గ్రీవెన్స్ హాల్ నందు ఆగస్టు 9 ప్రపంచ ఆదివాసీ దినోత్సవ సందర్భంగా ముఖ్యఅతిథిగా విచ్చేసిన డిస్ట్రిక్ట్ లీగల్ సర్వీసెస్ అథారిటీ రాజమహేంద్రవరం కార్యదర్శి వై.శ్రీలక్ష్మి కి ఆదివాసీ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై వినతి పత్రాలు అందజేశామని డిస్టిక్ లీగల్ సర్వీసెస్ అథారిటీ రాజమహేంద్రవరం మండల న్యాయ సేవ అధికార సంస్థ పారా లీగల్ వాలంటీర్ తెల్లం శేఖర్ తెలిపారు. ఈ సందర్భంగా పారా లీగల్ వాలంటీర్ తెల్లం శేఖర్ మాట్లాడుతూ....పోలవరం నిర్వాసితులకు కొత్త భూ సేకరణ చట్టం ప్రకారం శాస్త్రీయ సమగ్ర పునరావాసం కల్పించాలని,పోలవరం నిర్వాసితులు ఎదుర్కొంటున్న భూమి సమస్యలపై,పెసా గ్రామసభ ఆధ్వర్యంలో చేసిన తీర్మానాలకు సత్వరమే చట్టబద్ధత కల్పించాలి,నూతన పోలవరం జిల్లాలో రంపచోడవరం కేంద్రంగా న్యాయ కళాశాల ఏర్పాటు చేయాలని,ఏపీఎస్ఆర్టీసీ డిపో బస్టాండ్ కాంప్లెక్స్ ఏర్పాటు చేయాలని,జిల్లా కోర్టు ఏర్పాటు చేయాలని మొదలైన జిల్లా కార్యాలయాలు త్వరితగతిన ఏర్పాటు చేయాలని,ప్రతి మండల కేంద్రాల్లో జీడి పిక్కలు ఫ్యాక్టరీలు ఏర్పాటు చేయాలని,ఏజెన్సీ మారుమూల గ్రామాలకు తారు రోడ్లు మంజూరు చేసి వేయాలని,మారుమూల గ్రామాలకు ఏపీఎస్ఆర్టీసీ బస్సులు ఏర్పాటు చేయాలి,ఆదివాసీ రైతులకు సోలార్ ఫెన్సింగ్ మంజూరు చేయాలని,ప్రతి ఆశ్రమ పాఠశాలలో సోలార్ ఫెన్సింగ్ ఏర్పాటు చేయాలని,ప్రతి ఆశ్రమ పాఠశాలలకు ఇద్దరేసి ఏఎన్ఎం పోస్టు భర్తీ చేయాలని,శిథిల వ్యవస్థలో ఉన్న అంగన్వాడి కేంద్రాలను తొలగించి కొత్త అంగన్వాడి బిల్డింగులు నిర్మించాలని,ముసురుమిల్లి ప్రాజెక్టు కాలవ ద్వారా దేవారం,శరభ వరం గ్రామపంచాయతీ రైతులకు రెండు పంటలకు సాగునీరు అందించాలని,చెరువులకు స్లూయిజ్లు మరియు తూములు కొత్తవి ఏర్పాటు చేయాలని,ఏజెన్సీలో ఉన్న ప్రతి హాస్పిటల్ కి అంబులెన్స్ లు ఏర్పాటు చేయాలని,ఐటీడీఏల ద్వారా ట్రైకార్ లోన్స్ మంజూరు చేయాలని,ఎస్టి బ్యాక్లాగ్ పోస్టులు భర్తీ చేయాలని ఆదివాసీ పూజారులకు పదివేల రూపాయలు గౌరవ వేతనం చెల్లించాలని,షెడ్యూల్ ప్రాంత ఉద్యోగాల నియమకాల చట్టం ప్రకటించి ఆదివాసీ నిరుద్యోగులకు ఆదివాసీ ప్రత్యేక డీఎస్సీ ప్రకటించాలని, దేవీపట్నం మండల పరిధిలోని ఇందుకూరు గ్రామంలో విద్యుత్ సబ్ స్టేషన్ ఏర్పాటు చేయాలని,రంపచోడవరం ఏరియా ఆసుపత్రి నందు మహాప్రస్థానం అంబులెన్స్ లు ఏర్పాటు చేయాలని,1/70 చట్టం పరిరక్షణ కోసం ఆదివాసీ ప్రజల తరపున ప్రభుత్వమే సుప్రీంకోర్టులో ఇంప్లీయిడ్ పిటిషన్ వేయాలని మొదలైన సమస్యలపై వినతి పత్రాలు అందజేశామని తెల్లం శేఖర్ తెలిపారు. ఈ సమస్యలపై డిస్టిక్ లీగల్ సర్వీసెస్ అథారిటీ రాజమహేంద్రవరం కార్యదర్శి వై.శ్రీలక్ష్మి స్పందిస్తూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రంపచోడవరం ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ ఎం.మురళీ గంగాధర్ రావు,డిస్టిక్ లీగల్ సర్వీసెస్ అథారిటీ రాజమహేంద్రవరం మండల న్యాయ సేవా అధికార సంస్థ రంపచోడవరం పార లీగల్ వాలంటీర్స్ యలగాడ నాగేశ్వరరావు, కారం రామన్న దొర, తీగల బాబురావు,ఎన్.శ్రీను,కె.రాజ్యలక్ష్మి,బి సత్యనారాయణ,ఎన్.శాంత కుమారి మొదలైనవారు పాల్గొన్నారు.



# సినీ కబుర్లు

## మూడు సినిమాలు... మూడు ఫార్ములాలు... బాక్సాఫీస్ వద్ద సత్తా చాటేదెవరు?




టాలీవుడ్‌లో ప్రస్తుతం ఇంట్రెస్టింగ్ బాక్సాఫీస్ ఈక్వేషన్ కనిపిస్తోంది. ఒకే సమయంలో డిస్కషన్ లో ఉన్న విశ్వనాథ్ ఊ సన్స్, ఇరుముడి, టాక్సిక్ సినిమాలు మూడు వేర్వేరు కమర్షియల్ మోడల్స్ కు ప్రతినిధ్యం వహిస్తున్నాయి. వెంకీ అట్లూరి రైటింగ్‌పై, శివ నిర్వాణ ఎమోషనల్ కనెక్ట్‌పై, గీతూ మోహన్‌దాస్ స్టైల్ మరియు విజువల్ ట్రీట్‌మెంట్‌పై ఆధారపడుతున్నారు. ఈ నేపథ్యంలో 2026 బాక్సాఫీస్ లో ఏ ఫార్ములాకు ఎక్కువ అవకాశం ఉందనే ప్రశ్న ఎక్కువగా డిస్కషన్ కు వస్తోంది. ప్రస్తుత ట్రెండ్‌ను గమనిస్తే, భారీ హైప్ ఉన్న సినిమాల కంటే స్ట్రాంగ్ కంటెంట్‌తో వచ్చిన సినిమాలు ఎక్కువకాలం థియేటర్లలో నిలుస్తున్నాయి. ముఖ్యంగా ఫ్యామిలీ ఎమోషన్స్, రిలేటబుల్ డ్రామా, స్ట్రాంగ్ స్క్రీన్‌ప్లే ఉన్న సినిమాలు ఓపెనింగ్స్‌తో పాటు సస్టెయినబిలిటీ కూడా సాధిస్తున్నాయి. ఈ యాంగిల్ లో చూస్తే విశ్వనాథ్ఊ సన్స్ తక్కువ రిస్క్ ఉన్న ప్రాజెక్ట్‌గా కనిపిస్తోంది. సర్, లక్కీ భాస్కర్ తర్వాత వెంకీ మంచి ఫార్మ్‌లో ఉండటం, అతని రైటింగ్‌పై ఆడియన్స్ లో నమ్మకం పెరగడం, హాలిడే రిలీజ్ మరియు పెద్దగా పోటీ కూడా లేకపోవడం ఈ సినిమాకు కమర్షియల్ అడ్వాంటేజ్‌ను ఇస్తున్నాయి. ఇరుముడి మాత్రం మిడిల్ రిస్క్ కేటగిరీలో నిలుస్తోంది. రవితేజకు ఇది ఇమేజ్ పరంగా భిన్నమైన ప్రయత్నం. శివ నిర్వాణ బలం ఎమోషనల్ నేరేషన్, రిలేషన్‌షిప్ డ్రామా. ఆడియన్స్ తో ఎమోషనల్ కనెక్షన్ ఏర్పడితే ఈ సినిమా అంచనాలను మించే అవకాశముంది. అంతేకాదు, ప్రాఫిట్- షేరింగ్ మోడల్ వల్ల నిర్మాతల రిస్క్ కూడా కొంత మేర తగ్గింది. కాబట్టి ఇది కంటెంట్ ఆధారంగా గ్రాడ్యువల్ బాక్సాఫీస్ విన్నర్‌గా మారే అవకాశం ఉన్న ప్రాజెక్ట్ గా చూడొచ్చు. ఇది హై రిస్క్- హై రివార్డ్ ప్రాజెక్టు. యష్ క్రేజ్, పాన్ ఇండియా అంచనాలు, భారీ బడ్జెట్ ఈ సినిమాను పూర్తిగా ఎక్స్‌పెక్టేషన్ డ్రివెన్ ప్రాజెక్ట్‌గా మార్చాయి. గీతూ మోహన్‌దాస్ స్టైలిష్, అన్‌కన్వెన్షనల్ ఫిల్మ్‌మేకింగ్‌కు పేరుగాంచినా, ఆ విజువల్ స్టైల్‌ను మాస్ థియేట్రికల్ రన్‌గా మార్చడమనేది పెద్ద సవాలే. ఈ స్థాయిలో పెట్టుబడి పెట్టిన సినిమా కేవలం హిట్ కావడం మాత్రమే సరిపోదు, టాక్సిక్ కు అసాధారణ స్థాయి బాక్సాఫీస్ రన్ అవసరం. మొత్తం మీద చూస్తే, ఈ మూడు సినిమాలు మూడు వేర్వేరు సక్సెస్ ఫార్ములాలను పరీక్షిస్తున్నాయి. ప్రస్తుత మార్కెట్ పరిస్థితుల్లో రైటింగ్ అత్యంత స్థిరమైన కమర్షియల్ మోడల్‌గా కనిపిస్తుండగా, ఎమోషన్ సర్ప్రైజ్ ఫ్యాక్టర్‌గా, స్టైల్ మాత్రం అత్యధిక రివార్డ్‌తో పాటు అత్యధిక రిస్క్‌ను మోస్తున్న మోడల్‌గా నిలుస్తోంది. మరి వీటిలో ఏ సినిమా ఎలాంటి ఫలితాల్ని అందుకుంటాయనేది రిలీజ్ తర్వాతే తేలనుంది.

## 3 రోజుల్లోనే 35 కోట్లు.. వరుణ్ తేజ్ సాలిడ్ కంబ్యాక్




మెగా హీరో వరుణ్ తేజ్ లేటెస్ట్ ఎంటర్టైనర్ కొరియన్ కనకరాజు మంచి రెస్పాన్స్ అందుకుంటోంది. రిలీజైన మొదటి రోజు నుంచే పాజిటివ్ టాక్ తెచ్చుకున్న ఈ సినిమా, కలెక్షన్ల పరంగా కూడా చాలా వేగంగా దూసుకుపోతోంది. మూడు రోజుల్లోనే ప్రపంచవ్యాప్తంగా దాదాపు 35 కోట్ల రూపాయలకు పైగా గ్రాస్ రాబట్టి అందరినీ ఆశ్చర్యానికి గురి చేసింది. థియేటర్ల దగ్గర ఆడియన్స్ నుంచి వస్తున్న రెస్పాన్స్ చూస్తుంటే వరుణ్ క్రేజ్ ఏ స్థాయిలో ఉందో స్పష్టంగా అర్థమవుతోంది. ~ాశ్రీంశీ =ఘుం - అట్లీ చుట్టూ బాలీవుడ్..అసలేం జరుగుతోంది? ఈ సినిమా సాధించిన అతిపెద్ద విజయాల్లో మెయిన్ హైలెట్ ఏంటంటే, మూడు రోజుల్లోనే అన్ని ప్రాంతాల్లోనూ బ్రేక్ ఈవెన్ పూర్తి చేసుకోవడం. అసలైతే ఈ రోజుల్లో ఒక సినిమా సేఫ్ జోన్ లోకి రావడానికి చాలా టైమ్ పడుతుంది. అలాంటిది కొరియన్ కనకరాజు చాలా వేగంగా డిస్ట్రిబ్యూటర్లను, బయ్యర్లను లాభాల బాట పట్టించింది. చాలా కాలంగా ఒక సరైన హిట్ కోసం ఎదురుచూస్తున్న వరుణ్ తేజ్ కి ఈ సినిమాతో పవర్ఫుల్ బ్లాక్ బస్టర్ దక్కింది. సరైన కంటెంట్ పడితే వరుణ్ తేజ్ బాక్సాఫీస్ స్టామినా ఏ స్థాయిలో ఉంటుందో ఈ చిత్రం మరోసారి నిరూపించింది. ఈ సినిమాలో చూపించిన కొత్త రకం మేకోవర్, కామెడీ టైమింగ్ ప్రేక్షకులను బాగా అలరిస్తున్నాయి. తన ఇమేజ్ కి తగ్గట్టుగా సరికొత్త కాన్సెప్ట్ తో వచ్చి థియేటర్లకు జనాలను రప్పించడంలో వరుణ్ పూర్తిగా సక్సెస్ అయ్యారు. ఈ విజయం అతని కేరియర్ లో ఒక మంచి సక్సెస్ ఫుల్ ల్యాండ్ మార్క్ గా నిలిచిపోతుందని ఇండస్ట్రీ వర్గాలు చెబుతున్నాయి. తెలుగు రాష్ట్రాల్లోనే కాకుండా ఓవర్సీస్ లో కూడా కొరియన్ కనకరాజు తన జోరు చూపిస్తోంది. ముఖ్యంగా యూఎస్ లో ఈ సినిమా ఇప్పటికే హాఫ్ మిలియన్ మార్కుకి చాలా దగ్గరగా వచ్చేసింది. వీకెండ్ లో అక్కడి బాక్సాఫీస్ దగ్గర కూడా ఈ చిత్రం మంచి వసూళ్లను సాధించింది. వీకెండ్ ముగిసినప్పటికీ ఈ సినిమా మేనియా తగ్గకుండా ముందుకు సాగుతోంది. వర్కింగ్ డేస్ లో కూడా ఈ రోజు అడ్వాన్స్ బుకింగ్స్ చాలా బలంగా ఉన్నట్లు బుకింగ్ యాప్స్ ద్వారా తెలుస్తోంది. సినిమాలోని ఫన్, డిఫరెంట్ ఎంటర్టైన్మెంట్ ఎలిమెంట్స్ జనాలకు బాగా కనెక్ట్ అవ్వడంతో వర్డ్ ఆఫ్ మౌత్ బాగా పనిచేస్తోంది. కొరియన్ కనకరాజు బాక్సాఫీస్ దగ్గర మరికొన్ని రోజులు భారీ వసూళ్లు సాధించే అవకాశం కనిపిస్తోంది. లాంగ్ రన్ సినిమాగా నిలుస్తుందని ట్రేడ్ నిపుణులు అంచనా వేస్తున్నారు. మొత్తానికి వరుణ్ తేజ్ తన మాస్, ప్రయోగాత్మక ఎంటర్టైన్మెంట్ తో థియేటర్లలో నవ్వుల పండగ తీసుకొచ్చారు. బాక్సాఫీస్ దగ్గర ఎలాంటి ఊహాగానాలకు తావులేకుండా క్లీన్ హిట్ గా నిలిచిన ఈ సినిమా మెగా అభిమానులకు మంచి కిక్ ఇచ్చింది. ఇక రాబోయే రోజుల్లో కలెక్షన్స్ లెక్క ఇంకా ఎంతవరకు వెళుతుందో చూడాలి.

## హన్సిక సర్ ప్రైజ్.. ఏంటీ కపాలి కథ?




నారా రోహిత్ నటిస్తున్న లేటెస్ట్ సినిమా కపాలి టైటిల్ తోనే మంచి బజ్ క్రియేట్ చేస్తోంది. పోలీస్ బ్యాక్ డ్రాప్ ఒక డిఫరెంట్ సైకలాజికల్ హారర్ థ్రిల్లర్ గా ఈ చిత్రాన్ని డైరెక్టర్ రామ్ గన్ని తెరకెక్కిస్తున్నారు. ఇందులో హీరోయిన్ గా హన్సిక మోత్వాని నటిస్తోంది. ఆమె పుట్టినరోజు సందర్భంగా అభిమానులకు ఒక స్పెషల్ సర్ ప్రైజ్ ఇస్తూ మేకర్స్ ఆమె ఫస్ట్ లుక్ పోస్టర్ ను విడుదల చేశారు. ఈ పోస్టర్ చూసిన వెంటనే అందరిలోనూ సినిమాపై ఒక రకమైన క్యూరియాసిటీ క్రియేట్ అవుతోంది. ఈ ఫస్ట్ లుక్ పోస్టర్ ను మేకర్స్ చాలా క్రియేటివ్ గా, డిఫరెంట్ గా డిజైన్ చేశారు. హన్సిక ఫేస్ ను ఒక బ్లాక్ అండ్ వైట్ హ్యాండ్ స్కెచ్ లాగా చూపించడం చాలా కొత్తగా అనిపిస్తుంది. ఇందులో ఆమె ఎక్స్ ప్రెషన్ చాలా ఇంటెన్స్ గా, ఎంతో సీరియస్ గా ఉంది. అలాగే ఆమె చూపులు ఏదో తెలియని ఒక మిస్టరీని దాచిపెట్టినట్లుగా కనిపిస్తున్నాయి. చాలా సింపుల్ డ్రెస్ వేసుకుని, మెడలో ఒక చిన్న చైన్ తో ఉన్న హన్సిక ప్రెజెంటేషన్ చూస్తుంటే ఈ సైకలాజికల్ కథలో ఆమె క్యారెక్టర్ బలంగా ఉండబోతోందని తెలుస్తోంది. హన్సిక ఫేస్ మాత్రమే కాకుండా ఈ పోస్టర్ బ్యాక్ గ్రౌండ్ లో దాగి ఉన్న ఎలిమెంట్స్ కూడా సినిమా కథపై ఎన్నో అనుమానాలను రేకెత్తిస్తున్నాయి. పోస్టర్ చుట్టూ ప్రాచీన కాలం నాటి కొన్ని వింతైన గుర్తులు, సింబల్స్ కనిపిస్తున్నాయి. చీకటి అడవిలో భారీ చెట్ల మధ్య నుంచి సూర్యరశ్మి వెలుగు పడుతున్నట్లుగా డిజైన్ చేసిన తీరు బాగుంది. ముఖ్యంగా ఆ అడవి మధ్యలో ఒంటరిగా నడుచుకుంటూ వెళ్తున్న ఒక వ్యక్తి నీడ సస్పెన్స్ ను అమాంతం పెంచేస్తోంది. రొటీన్ దెయ్యాల కాన్సెప్ట్ తో కాకుండా అంతుచిక్కని చీకటి ప్రపంచంలోకి ప్రేక్షకులను తీసుకెళ్లబోతున్నారని క్లియర్ గా అర్థమవుతుంది. ఏదో కనపడని శక్తులతో పోరాడే ఒక డార్క్ సైకలాజికల్ గేమ్ లాగా ఈ కథ సాగనుందని తెలుస్తోంది. సినిమా టైటిల్ కు తగ్గట్టుగానే పోస్టర్ లో ఉన్న వింత గుర్తులు అన్నీ కూడా ఈ హారర్ థ్రిల్లర్ కు పక్కాగా సెట్ అయ్యేలా చూసుకున్నారు. ఇలాంటి డిఫరెంట్ నేపథ్యం ఉన్న జానర్ లో హన్సిక యాక్ట్ చేస్తుండటంతో ఆమె రోల్ ఎలా ఉండబోతుందా అని ఆడియన్స్ ఎదురుచూస్తున్నారు. ఈ క్రేజీ థ్రిల్లర్ ప్రాజెక్ట్ ను సప్త అశ్వ మీడియా వర్క్స్ బ్యానర్ పై చాలా గ్రాండ్ లెవల్లో నిర్మిస్తున్నారు. కళ్యాణ చక్రవర్తి మంథినా, భాను కిరణ్ ప్రతాప నిర్మాతలుగా వ్యవహరిస్తున్నారు. అలాగే విజయ్ కృష్ణ లింగమనేని సమర్పిస్తున్నారు. మేకింగ్ విషయంలో స్టాండర్డ్స్ మెయింటైన్ చేస్తూ, విజువల్ గా ప్రేక్షకులకు ఒక కొత్త థ్రిల్లింగ్ ఎక్స్ పీరియన్స్ ఇచ్చేలా ఈ సినిమాను రెడీ చేస్తున్నారు. ఇక నెక్స్ట్ అప్డేట్స్ ఈ అంచనాల స్థాయిని ఇంకా ఎంత పెంచుతాయో చూడాలి.

## రూ.60వేల క్యాప్‌పై నెట్‌లో చర్చ!



సూపర్ స్టార్ మహేష్ బాబు ఎక్కడ కనిపించినా ఆయన స్టైల్, లుక్స్ నెట్టింట వైరల్ కావడం పరిపాటే. తాజాగా 'వారణాసి' సినిమా షూటింగ్ బిహైండ్ ద సీన్స్ ఫోటో ఒకటి సామాజిక మాధ్యమాల్లో బాగా ట్రెండ్ అవుతోంది. అయితే ఈ ఫోటోలో అందరి దృష్టినీ ఆకర్షించింది మాత్రం మహేష్ ధరించిన బ్రాండెడ్ క్యాప్. సగటు మనిషి నెల జీతం కంటే ఎక్కువ ధర ఉన్న ఆ టోపీని చూసి నెటిజన్లు ఆశ్చర్యపోతూ కామెంట్ల వర్షం కురిపిస్తున్నారు. ఫోటోలో మహేష్ బాబు ధరించిన క్యాప్ సాధారణమైనది కాదు. అది ప్రముఖ ఇటాలియన్ లగ్జరీ ఫ్యాషన్ బ్రాండ్ 'జెగ్నా' కి చెందిన 'ఒయాసి క్యాష్‌మీర్' బేస్‌బాల్ క్యాప్. ఇక ఫార్‌ఫెచ్ వెబ్‌సైట్‌లో దీని ధర దాదాపు 80 వేల రూపాయలు ఉంది. ఇక 100% అసలైన క్యాష్‌మీర్ కాటన్‌తో ఇటలీలో తయారైన ఈ క్యాప్ డిజైన్ ఎంతో క్లాసీగా, రాయల్‌గా ఉంది. 'వారణాసి' షూటింగ్ సెట్స్‌లో గ్లోబల్ సందడి: దర్శక ధీరుడు ఎస్.ఎస్. రాజమౌళి రూపొందిస్తున్న భారీ అడ్వెంచర్ మూవీ 'వారణాసి' షూటింగ్ ప్రస్తుతం శరవేగంగా జరుగుతోంది. ఈ చిత్రంలో మహేష్ బాబు 'రుద్ర' అనే సాహసోపేతమైన పాత్రను పోషిస్తుండగా, గ్లోబల్ స్టార్ ప్రియాంక చోప్రా 'మందాకిని'గా నటిస్తోంది. ఇక హైదరాబాద్‌తో పాటు ఆఫ్రికాలోని కిలిమంజారో, మసాయి మారా అడవుల్లో జరిగిన షూటింగ్ షెడ్యూల్‌లో ప్రియాంక, ఆమె భర్త నిక్ జోనాస్‌లతో మహేష్ గడిపిన సమయానికి సంబంధించిన పిక్స్ విపరీతంగా ఆకట్టుకున్నాయి. పుట్టినరోజున 'రుద్ర' ఫస్ట్ లుక్ రచ్చ: ఇటీవల మహేష్ బాబు పుట్టినరోజు సందర్భంగా 'వారణాసి' మూవీ మేకర్స్ ఆయన ఫస్ట్ లుక్ పోస్టర్లను విడుదల చేశారు. ఇక ఆఫ్రికా అడవుల నేపథ్యంలో ఒక వెదురు తెప్పపై ప్రశాంతంగా కూర్చున్న మహేష్ లుక్ ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేసింది. ఈ చిత్రంలో పృథ్వీరాజ్ సుకుమారన్ విలన్‌గా నటిస్తుండగా, సినిమాను 2027 ఏప్రిల్ 7న గ్రాండ్‌గా రిలీజ్ చేయడానికి ప్లాన్ చేస్తున్నారు. నెట్టింట ఫ్యాన్స్ కామెంట్లు: మహేష్ బాబు ధరించిన క్యాప్ ధర తెలిశాక అభిమానులు "రియల్ లైఫ్‌లోనే కాదు, యాక్సెసరీస్‌లోనూ ఆయనే సూపర్ స్టార్" అంటూ పోస్టులు పెడుతున్నారు. ఒక టోపీకి రూ. 80 వేలు ఖర్చు చేయడమంటే సామాన్యులకు ఊహించని విషయమే అని కొందరు అంటుంటే, మహేష్ రేంజ్‌కి అది చాలా సింపుల్ అని మరికొందరు వ్యాఖ్యానిస్తున్నారు. సినిమాల్లోనే కాకుండా నిజ జీవితంలోనూ మహేష్ బాబు తన స్టైలిష్ అప్పియరెన్స్‌తో ట్రెండ్ సెట్ చేస్తుంటారు. రాజమౌళి దర్శకత్వంలో రూపుదిద్దుకుంటున్న అంతర్జాతీయ స్థాయి చిత్రం 'వారణాసి'పై ఇప్పటికే భారీ అంచనాలు నెలకొనగా, మహేష్ ఫ్యాషన్ సెన్స్ ఆ అంచనాలకు మరింత గ్లామర్‌ను జోడిస్తోంది. ఇక ప్రస్తుతం ఈ జెగ్నా క్యాప్ పిక్ సోషల్ మీడియాలో హాట్ టాపిక్‌గా మారింది.

## దర్శన్, పవిత్ర గౌడ్‌ల చుట్టూ బిగుస్తున్న చట్టం ఉచ్చు!

దేశ వ్యాప్తంగా సంచలనం అయిన అభిమాని రేణుకాస్వామి హత్య కేసు రోజుకో కొత్త మలుపు తిరుగుతుంది. ఈ సంచలన కేసులో ఇప్పటికే కన్నడ నటుడు దర్శన్, పవిత్ర గౌడ్ తదితరులు అరెస్టయి కస్టడీలో ఉన్న విషయం తెలిసిందే. గత కొంతకాలంగా న్యాయస్థానంలో నడుస్తోన్న కేసు విచారణలో తాజాగా ఊహించని పరిణామాలు చోటుచేసుకున్నాయి. ఈ కేసులో కీలక నిందితుడిగా ఉన్న ప్రదోష్ అప్రూవర్‌గా మారడం ఇండస్ట్రీలోనూ, రాష్ట్రవ్యాప్తంగానూ తీవ్ర సంచలనం సృష్టిస్తోంది. కోర్టులో ప్రదోష్ వెల్లడించిన వివరాల ప్రకారం హత్య జరిగిన రాత్రి అక్కడ ఏం జరిగిందనే దానిపై భయానకమైన నిజాలు వెలుగులోకి వచ్చాయి. సోషల్ మీడియాలో పవిత్ర గౌడ్‌కు అసభ్యకరమైన సందేశాలు పంపారన్న కక్షతో రేణుకాస్వామిని నిర్బంధించి తీవ్రంగా హింసించినట్లు ఆయన పేర్కొన్నారు. మొదటగా నటుడు దర్శన్ స్వయంగా రేణుకాస్వామిపై విచక్షణారహితంగా దాడి చేశారని, ఆ తర్వాత పవిత్ర గౌడ్ తన చేతిలోని చెప్పుతో అతడిని కొట్టిందని ప్రదోష్ వాంగ్మూలం ఇచ్చినట్లు చేసినట్లు తెలుస్తోంది. ఈ దాడి అంతటితో ఆగకుండా మరింత అరాచకమైన రీతిలో సాగినట్లు ప్రదోష్ బయటపెట్టారు. బాధితుడిపై దాడి చేసిన అనంతరం అతడి శరీరంపై ఉన్న దుస్తులను తొలగించి కేవలం లోదుస్తులు మాత్రమే ఉంచినట్లు తెలిపారు. ఆ తర్వాత అత్యంత కిరాతకంగా నైలాన్ తాడుతో కాళ్లు, చేతులు కట్టేసి, టాటా ఏస్ వాహనానికి వేలాడదీసి మళ్లీ దారుణంగా కొట్టారని వెల్లడించారు. ఈ పాశవిక దాడి ..తీవ్రమైన గాయాల కారణంగానే రేణుకాస్వామి అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయినట్లు అంగీకరించారు. ఈ తాజా పరిణామంతో హత్య కేసుకు సంబంధించిన విచారణ వేగం పుంజుకుంది. ఇప్పటి వరకు పోలీసుల అదుపులో ఉన్న నిందితులపై ఉన్న ఆరోపణలకు సంబంధించి సహ నిందితుడే స్వయంగా సాక్ష్యం చెప్పడంతో చట్టపరమైన ఉచ్చు దర్శన్, పవిత్ర గౌడ్‌ల చుట్టూ మరింత బిగుసుకుంటోంది. హత్య జరిగిన తీరు, అందులో ప్రతి నిందితుడి పాత్ర ఎంతమేర ఉందనే విషయాలపై ప్రదోష్ పూసగుచ్చినట్లు వెల్లడించడం దర్యాప్తు అధికారులకు పెద్ద సాక్ష్యంగా మారింది. ఈ సంచలన నిజాలు వెలుగులోకి రావడంతో కన్నడ చిత్రసీమతో పాటు తెలుగు ప్రేక్షకులు కూడా దిగ్భ్రాంతికి గురవుతున్నారు. ఒక స్టార్ హీరోగా సమాజంలో ఎంతో గుర్తింపు ఉన్న వ్యక్తి ఇలాంటి హేయమైన నేరానికి పాల్పడటం ఇండస్ట్రీకి తీరని మచ్చగా మారిందని మండి పడుతున్నారు. రేణుకాస్వామి కుటుంబానికి న్యాయం జరగాలని డిమాండ్ చేస్తూ ప్రజల నుంచి, వివిధ ప్రజా సంఘాల నుంచి వస్తున్న ఒత్తిడి కేసు విచారణను మరింత కీలకమైన దశకు చేర్చింది. రాబోయే రోజుల్లో ఈ కేసు విచారణ మరింత ఉత్కంఠభరితంగా మారే అవకాశం ఉంది. అప్రూవర్‌గా మారిన ప్రదోష్ ఇచ్చిన వాంగ్మూలం ఆధారంగా న్యాయస్థానం ఎలాంటి సంచలన తీర్పుని ఇస్తుందనేది సర్వత్రా ఆసక్తికరంగా మారింది. చట్టం ముందు అందరూ సమానులేనని నిరూపించేలా ఈ కేసులో నిజానిజాలు నిగ్గు తేలి, బాధితుడి కుటుంబానికి త్వరలోనే సముచితమైన న్యాయం జరుగుతుందని రేణుకాస్వామి కుటుంబ సభ్యులు ఆశిస్తున్నారు.



## జిమ్‌లో సురేఖ వాణి కష్టపడుతున్న దృశ్యాలు... వీడియో వైరల్!



తెలుగు చిత్రసీమలో క్యారెక్టర్ ఆర్టిస్ట్‌గా మంచి గుర్తింపు తెచ్చుకున్న నటి సురేఖా వాణి సోషల్ మీడియాలో నిత్యం యాక్టివ్‌గా ఉంటారు. తాజాగా ఆమె జిమ్‌లో తీవ్రంగా శ్రమిస్తూ చేసిన వర్కవుట్ వీడియో నెట్టింట విపరీతంగా వైరల్ అవుతోంది. ఈ వయసులోనూ ఆమె చూపిస్తున్న ఫిట్‌నెస్ ఉత్సాహం అభిమానులను, నెటిజన్లను విశేషంగా ఆకట్టుకుంటోంది. ఫిట్‌నెస్‌కు వయసుతో సంబంధం లేదని నిరూపిస్తున్న సురేఖా వాణి ఈ కొత్త లుక్‌లో చిన్న పిల్లలా ఎంతో ఎనర్జిటిక్‌గా కనిపిస్తూ అందరినీ ఆశ్చర్యపరుస్తున్నారు. జిమ్‌లో సురేఖా వాణి కఠిన వర్కవుట్లు: సోషల్ మీడియా వేదికగా ఫిట్‌నెస్ ప్రాముఖ్యతను తెలుపుతూ సురేఖా వాణి తరచుగా రీల్స్ షేర్ చేస్తుంటారు. మానసిక అలసట ఉన్నా, మూడ్ బాగాలేకపోయినా, బద్ధకంగా అనిపించినా సరే ఖచ్చితంగా జిమ్‌కి వెళ్లాల్సిందేనని ఆమె చెబుతుంటారు. తాజాగా ఆమె పోస్ట్ చేసిన వర్కవుట్ వీడియోలో ఎంతో కష్టపడుతూ వ్యాయామాలు చేస్తూ కనిపించారు. ఇక ఆమె ఫిట్‌నెస్ పట్ల చూపుతున్న శ్రద్ధ, క్రమశిక్షణ చూసి నెటిజన్లు ఫిదా అవుతున్నారు. ~ాశ్రీంశీ =ఘుం - హన్సిక సర్ ప్రైజ్.. ఏంటీ కపాలి కథ? ఈ వీడియోలో సురేఖా వాణి ధరించిన వైట్ స్లీవ్‌లెస్ స్కూప్-నెక్ స్పోర్ట్స్ బ్రా డ్రెస్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. జిమ్ వర్కవుట్స్, యోగా, పైలేట్స్‌కి తగ్గట్టుగా ఉన్న ఈ డ్రెస్‌లో ఆమె ఎంతో ఫిట్‌గా, చిన్నపిల్లలా కనిపించడం విశేషం. ఇక ఈ వయసులో కూడా అంతటి కష్టమైన ఎక్సర్‌సైజులు సులువుగా చేస్తూ, గ్లామర్‌తో పాటు హెల్దీ లైఫ్‌స్టైల్‌ను కాపాడుకోవడం అందరినీ ఆకట్టుకుంటోంది. సినిమాలు, సోషల్ మీడియా ట్రెండింగ్: గత కొన్నేళ్లుగా టాలీవుడ్‌లో అక్కగా, వదినగా, తల్లిగా వైవిధ్యమైన పాత్రలు పోషిస్తూ సురేఖా వాణి తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారు. కేవలం సినిమాలే కాకుండా సోషల్ మీడియాలోనూ ఆమె ఎప్పుడూ ట్రెండింగ్‌లో ఉంటారు. ఇక తన కూతురు సుప్రీత నాయుడుతో కలిసి చేసే సరదా వీడియోలు, ఫోటోలు, డాన్స్ రీల్స్ ఇంటర్నెట్‌లో విపరీతమైన వ్యూస్ సొంతం చేసుకుంటూ అభిమానులను అలరిస్తుంటాయి. రూమర్స్, ట్రోల్స్‌పై ధీటైన స్పందన: సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉండే సురేఖా వాణి తరచుగా కొన్ని వివాదాలు, ట్రోల్స్‌ను ఎదుర్కొంటుంటారు. ఇటీవల తన రెండో పెళ్లిపై వస్తున్న పుకార్లపై ఆమె స్పష్టత ఇచ్చారు. నెట్టింట వచ్చే ట్రోల్స్‌ను తాను అస్సలు పట్టించుకోనని, తన వ్యక్తిగత అభిప్రాయాలు, ఆలోచనలకే ప్రాధాన్యత ఇస్తానని తెగేసి చెప్పారు. ఇక ఎవరి మాటలకో కుంగిపోకుండా తన జీవితాన్ని తనకు నచ్చినట్లు ఆనందంగా గడపడమే ఆమె నైజం. ఎంతోమందికి ఫిట్‌నెస్ గోల్స్ ఇస్తూ, వయసు అనేది కేవలం ఒక సంఖ్య మాత్రమేనని సురేఖా వాణి మరోసారి నిరూపించారు. ట్రోల్స్, రూమర్స్‌ను పక్కన పెట్టి తన ఫిట్‌నెస్, కెరీర్, వ్యక్తిగత జీవితంపై శ్రద్ధ పెడుతూ ముందుకు సాగుతున్న ఆమె తీరు నిజంగా అభినందనీయం. ఇక ఆరోగ్య కరమైన జీవనశైలిని పాటిస్తూ, సోషల్ మీడియాలో స్ఫూర్తి నింపుతున్న ఈ నటి వర్కవుట్ వీడియోలు ప్రస్తుతం నెట్టింట తెగ హల్‌చల్ చేస్తున్నాయి.

## క్రిష్ణకు ఎన్టీఆర్ ఇచ్చిన మాట... అద్భుతమైన మల్టీ స్టారర్ మూవీగా !



తెలుగు సినిమాలలో మల్టీ స్టారర్ మూవీస్ కి సరి కొత్త ట్రెండ్ ని క్రియేట్ చేసి ఈ రోజుకీ తలమానికంగా నిలిచిన సినిమా దేవుడు చేసిన మనుషులు. ఈ సినిమానే తరువాత కాలంలో. అంతా మల్టీ స్టార్ మూవీస్ కి ఆదర్శంగా తీసుకుని ఇద్దరి హీరోల పాత్రలను ఎలా డిజైన్ చేయాలి అన్న దానిని పాఠంగా మార్చుకున్నారు. అప్పటికి వంద సినిమాలకు చేరువ అయిన క్రిష్ణ కొత్త తరానికి స్టార్ గా ఎదుగుతున్న నేపథ్యం అది. ఇక ఎన్టీఆర్ తన సినీ కెరీర్ లో పాతికేళ్ళు పూర్తి చేసుకుని రెండు వందల సినిమాలు చేసి టాప్ లెవెల్ స్టార్ గా వెలుగొందుతున్న సమయం అది. ఆ సమయంలో జరిగిన ఒక ముచ్చట తరువాత కాలంలో దేవుడు చేసిన మనుషులు సినిమాగా రూపొందింది. క్రిష్ణ తన సొంత బేనర్ మీద తీసిన పండంటి కాపురం మూవీ వంద రోజుల వేడుక విజయవాడలో నిర్వహించారు. దానికి ముఖ్య అతిధిగా హాజరైన ఎన్టీఆర్ ఈ సందర్భంగా మాట్లాడుతూ క్రిష్ణ సొంత బేనర్ లో సినిమా తీస్తే తాను నటిస్తాను అని సభా ముఖంగానే ప్రకటించారు. ఈ అనూహ్య ప్రకటనతో క్రిష్ణ ఎంతగానో సంతోషించారు. వెంటనే జవాబు చెబుతూ ఎన్టీఆర్ తో తమ సంస్థలో సినిమా ఉంటుందని స్పష్టం చేశారు. ఇది జరిగిన తరువాత క్రిష్ణ ఒక డ్యూయెల్ రోల్ కోసం తయారు చేసుకున్న కథలో కీలక మార్పులు చేసి ఎన్టీఆర్ కి అనుగుణంగా పాత్రని క్రియేట్ చేసి ఇద్దరు అన్నదమ్ముల స్టోరీగా దేవుడు చేసిన మనుషులు సినిమాను తీశారు. హేమా హేమీలతోనే : పద్మాలయా బేనర్ మీద తీసిన ఈ చిత్రం అత్యంత రిచ్ నెస్ తో ఉండాలని ఆ రోజుల్లోనే లక్షలు ఖర్చు చేశారు. భారీ బడ్జెట్ తో తయారైన ఈ మూవీలో నటించిన ఆర్టిస్టులు అంతా హేమా హేమీలు కావడం విశేషం. ఎస్వీ రంగా రావు, జయలలిత, విజయనిర్మల, జమున, మంజుల కాంచన, జగ్గయ్య, ఎస్ వరలక్ష్మి సత్యనారాయణ, కాంతారావు ఇలా ఎంతో మంది ఈ మూవీ కోసం నటించారు. ఇక ఈ మూవీకి రమేష్ నాయుడు మ్యూజిక్ అందిస్తే క్రిష్ణతో ఎన్నో విజయవంతమైన చిత్రాలను తీసిన వి రామచంద్రరావు ఈ మూవీకి దర్శకత్వం వహించారు. పక్కా ప్లానింగ్ తో ఈ భారీ తారాగణం ఉన్న సినిమాను చకచకా పూర్తి చేశారు. బందరు వీధులలో : ఇక ఈ సినిమాలో క్లైమాక్స్ లో వచ్చే దేవుడు చేసిన మనుషుల్లారా అన్న సాంగ్ ని బందర్ వీధులలలో ఆ రోజులలో అవుట్ డోర్ లో చిత్రీకరణ చేశారు. మొత్తం పాటను వేల మంది జనాల మధ్య తీయడం ఎన్టీఆర్ క్రిష్ణ జగ్గయ్య, కాంతారావు వంటి వారు అంతా అవుట్ డోర్ షూటింగ్ లో పాల్గొనడం నిజంగా గ్రేట్ అనే చెప్పాలి. క్రిష్ణ నిర్మాణంలో అత్యున్నత విలువలతో రూపొందిన దేవుడు చేసిన మనుషులు చిత్రం 1973 ఆగస్టు 9న రిలీజ్ అయి బంపర్ హిట్ కొట్టింది. ఎన్టీఆర్ క్రిష్ణ కాంబోకి జనాలు నీరాజనాలు పలికారు. ఇద్దరు హీరోల అభిమానులు ఎక్కడా ఇబ్బంది పడకుండా కథా కథనాలను నడిపారు. ఈ సినిమా ఇంత ఘన విజయం సాధించిన తరువాత క్రిష్ణ తన వందవ చిత్రంగా అల్లూరి సీతారామరాజుని ప్రకటించారు. దాంతోనే ఎన్టీఆర్ కి క్రిష్ణకు తొలిసారి మనస్పర్థలు వచ్చి మళ్ళీ తొమ్మిదేళ్ళ పాటు ఇద్దరూ మాట్లాడుకోలేదు, తిరిగి 1982లో వయ్యారి భామలు వగలమారి భర్తలు సినిమాలో కలసి నటించే వరకు ఆ గ్యాప్ కొనసాగింది.

GODAVARI BHAVISHATH

# VAARTHA

GODAVARI SPECIAL BULLITIN

## Resolution on Tamil Thaai Vazhthu Unanimously Passed in TN Assembly



Chennai: The Tamil Nadu Assembly on Monday unanimously passed a resolution mandating the rendition of Tamil Thaai Vazhthu at the commencement of government events in the state. The resolution, piloted by Chief Minister C Joseph Vijay, was supported by several legislature parties, including the opposition DMK and AIADMK, who endorsed the government's stance that the state song should be sung first in the sequence of songs to be rendered at government functions. Moving the resolution, Vijay said his Tamilaga Vettri Kazhagam government will not compromise on Tamil Nadu's linguistic and cultural rights. "Tamil is not only a language but also our life and emotions," Vijay said in an emotive speech and stressed that the "mother tongue is as pure as one's mother." "Singing the Tamil Thaai Vazhthu is not against the political system or India's unity. On the contrary, it reflects the nation's high principle of unity in diversity. There's no need to make this demand of singing the Tamil Thaai Vazhthu first into a political debate," he said.

As per the resolution, the state song should be sung at the commencement of programmes conducted at educational institutions, universities, government offices and public sector undertakings in Tamil Nadu. The move comes in the backdrop of the latest advisory from the Union Home Affairs Ministry asking the states and union territories to "strictly comply" with its January 28 directive that the National Song Vande Mataram be played before the National Anthem at official events. It may be recalled that the Tamil Nadu government issued an order on November 23, 1970, insisting that the Tamil Thaai Vazhthu be sung at the beginning of official events. The state government officially recognised it as state song on December 12, 2021, making it compulsory to render this first in the sequence of songs to be played at official functions. "This Assembly proudly records that Tamil is the ancient classical language of the world and Tamil civilisation is one of the oldest cultural traditions in the world. Tamil Thaai Vazhthu taken from the play 'Manonmaniam' written in 1891 by Manonmaniam Sundaranar, must be sung first at government functions from November 23, 1970," the resolution stated.

The government has issued an order which has come into effect, it noted. "It has been officially recognised as the state song from December 12, 2021 and it has been ordered that Tamil Thaai Vazhthu will be sung before the start of the event at all educational institutions, universities, government offices, public sector undertakings and other public organisations located in Tamil Nadu," the resolution further said. Announcing that the resolution had been passed unanimously, Speaker J C D Prabhakar informed the House that its implementation required no permission from anyone. "This is an Assembly resolution and the chief minister's voice represents the entire Tamil population," the Speaker emphasised.

## PM Meets CWG Medallists: Lauds Lovlina for Objecting to Distorted India Map

New Delhi: Boxer Lovlina Borgohain got appreciation for objecting to a distorted Indian flag, weightlifter Mirabai Chanu opened up about the "turmoil" of her last four years while some other Commonwealth Games medallists took the opportunity to share jokes with Prime Minister Narendra Modi, who hosted them for an interaction here. The PM heard from the medallists about their experiences building up to the Commonwealth Games and during their stay in Glasgow during a meeting at his residence on Sunday. It was also attended by Sports Minister Mansukh Mandaviya, Minister of State for Sports Raksha Khadse and Indian Olympic Association (IOA) President P T Usha.

"Kya hua wo restaurant waale se jhagda kar rahi thi? (What happened, you were fighting with that restaurant guy?)" Modi asked Lovlina, who won the 75kg category silver, in the little over 10-minute video of the interaction shared by his office on Monday. The Assam boxer laughed and replied, "We had such a good performance and it was the last day of the Games. It was a happy occasion sir, we were celebrating and I didn't like it when I saw the distorted flag. I politely told them and they have made the changes also."

The PM, while applauding her, said it was a thoughtful gesture at a time when she was just out to celebrate her triumph. India won 39 medals in the truncated Games to finish fourth. The tally included 13 gold medals, seven of them coming in boxing. "To be able to recognise the significance of that map at a time when you were celebrating and the Games were over, I can tell you truthfully, that video was not ordinary. It will be remembered by people for a very long time," he told the Tokyo Olympics bronze-winner.

In his one-on-one chat with Mirabai, who won the 48kg category gold in Glasgow with a Games record lift of 190kg, the PM asked about her breakdown on the podium. He also fed her a laddu during the interaction. Mirabai said it was a moment of letting go emotions that she had been holding on for the past four years. "Itne aansu tapak rahe the (So many tears were rolling down)," Modi remarked. A clearly overwhelmed but smiling Mirabai responded, "I was very happy and emotional in that moment. I was crying because I missed a medal in Paris Olympics by one kilogram. I had faced a lot in these last four years. I was battling injuries and some family problems too.

"There were lot of things. So, these four years were very tough for me. And when I stood on the podium, our flag went up and the anthem played, it was hard to stop myself," the diminutive Manipuri said without getting into the specifics of her issues apart from injuries. Boxer Narender Berwal, who won the +90kg gold, took the opportunity to share a funny comment that he



received from a Pakistani boxer after beating him in the Military World Games of 2015. "During the 2015 World Military Games, I had a bout with a Pakistani boxer. I won it but when we were together in the medical room for treatment to our niggles, he said to me 'Bhaijan aapka naam Narender hai, aapke coach ka naam Narender hai, aapke Pradhan Mantri ka naam Narender hai, mujhe Narender naam se nafrat ho gayi hai.' (Brother, you, your coach and your PM are all named Narender. I hate this name now)," he recalled as Modi laughed. On a more serious note, PM appreciated the efforts of the athletes and called them an inspiration. "I have been in this house for 12-13 years now and if there is one group that I have met regularly here, it is the athletes because of your efforts to win medals for India and your tradition of scaling new heights. "Far more than our push to promote sports in schools, it is your medals that inspire people," he said. Modi also lauded boxer Jadumani Singh (55kg), who reflected his win over a Pakistani boxer during the Games on July 26, which is also celebrated as Vijay Diwas to commemorate India's victory over Pakistan in the 1999 Kargil War. "By dedicating your medal to the Indian armed forces, you added glory to an already glorious moment. You defeated the one who should have been defeated," Modi told Jadumani, who is also serving in the Indian Army.

## Roar of Asiatic Lion Is Roar of Bharat's Wild Heritage: Pawan Kalyan

Amaravati: World Lion Day is observed every year on August 10 to raise awareness about the conservation and protection of lions, including the African and Asiatic lions, across the world. Andhra Pradesh Deputy Chief Minister Pawan Kalyan appreciated Prime Minister Narendra Modi and Union Environment Minister Bhupender Yadav for their efforts towards strengthening the long-term conservation of the Asiatic lion. In a message on X, he said, "The roar of the Asiatic Lion is the roar of Bharat's wild heritage." He said the significant increase in the Asiatic lion population from 411 in 2010 to 891 in 2025 reflects the sustained efforts of successive governments, forest departments, conservationists, wildlife experts, frontline teams and local communities. Lions Day 2026: The lion is an integral part of the popular culture of several regions and is among the world's most iconic and social big cats. Once found across parts of Africa, Asia and Europe, lions are now restricted to a much smaller range due to habitat loss and other threats.

Lions play a key role in maintaining the balance of ecosystems by regulating herbivore populations. They contribute to ecosystem health, support biodiversity and influence natural interactions among species. The Asiatic lion is a symbol of India's rich wildlife heritage and represents pride, courage and the country's natural legacy. In India, Gir National Park and Wildlife Sanctuary is the main stronghold of the Asiatic lion.

The Asiatic lion population has witnessed a significant increase over the




years, rising from around 20 lions in the early 20th century to 891 lions as per the 2025 census. The Government of India has undertaken several conservation initiatives, including Project Lion, launched in 2020, along with efforts to expand the lion's habitat and develop alternative habitats such as the Barda Wildlife Sanctuary. These measures have contributed significantly to the protection and growth of the Asiatic lion population.

## Porter Airlines Flight Cancelled After Child Refuses to Wear Seatbelt



Canada: A Porter Airlines flight was cancelled after a child onboard reportedly refused to wear a seatbelt, forcing the aircraft to return to the terminal on August 6. According to reports, a child was found standing on a seat without a seatbelt after Porter Airlines flight PD444 departed from Victoria International Airport for Toronto. The child's parent and cabin crew members reportedly tried to secure the seatbelt, but their efforts were unsuccessful.

The crew subsequently decided to remove the parent, child and their baggage from the aircraft. The flight returned to the terminal as a result. Passengers on the flight were reportedly forced to spend the night in Victoria after authorities had to refile the flight plan and complete other paperwork. The process extended beyond 12:30 a.m. local time, when the runway closed for the night.

## Telangana Govt's Varuna Yagam Seeking Bountiful Rains Begins at Nagarjuna Sagar

Hyderabad: Telangana Irrigation Minister N Uttam Kumar Reddy and his wife N Padmavathi, who is an MLA, on Monday took part in a 'Varuna Yagam' in Nalgonda district, being conducted by the state government seeking bountiful rains during the current monsoon season. The yagam (ritual worship of Lord Varuna) is held at Nagarjuna Sagar on the banks of Krishna river. Chief Minister A Revanth Reddy will attend the 'purnahuti' (concluding ceremony) of the yagam in the evening.

As many as 108 'Ritwiks' (priests) are performing the yagam for which 11 'Homa Kundams' (sacrificial fire pits) have been set up. The ritual is being performed by the priests and Vedic scholars of the famous Sri Lakshmi Narasimha Swamy temple at Yadagirigutta seeking abundant rains and that the reservoirs in Krishna and Godavari river basins are filled. A release from the Irrigation Minister's office on Sunday said, halfway through the southwest monsoon and already into the second week of August, Telangana's two major rivers - Krishna and the Godavari - are still waiting for inflows that will ensure adequate water availablility in the reservoirs and irrigation systems.

Nagarjuna Sagar currently has only 145.65 TMC against its gross storage capacity of 312.045 TMC. Its water level was around 518 feet, compared with a Full Reservoir Level of 590 feet. On August 9 last year, Nagarjuna Sagar had approximately 310.25 TMC, with the reservoir level at around 589.40 feet - virtually at Full Reservoir Level. On the corresponding day this year, it



has less than half that storage, it said.

An expert committee appointed by the Telangana government on the impact El Nino on July 30 suggested providing subsidy on drip and sprinkler irrigation systems and promoting drought-tolerant crops during the current Kharif season, among others, to minimise adverse impact of El Nino and deficit rainfall. Responding to the government's decision to perform the yagam, BRS Working President K T Rama Rao has said there is nothing wrong in conducting it, but the government should take concrete steps to provide relief to the farmers.

## Ambassador Kwatra Dispels Myths Around FCRA Bill, Asset Takeover Fears

New Delhi: Amid intense political debate over the proposed Foreign Contribution (Regulation) Amendment Bill, 2026, India's Ambassador to the United States Vinay Kwatra has moved to dispel "myths" regarding the takeover of NGO assets and allegations of religious targeting, placing protection mechanisms for charities and places of worship at the forefront of the government's stance. The FCRA Bill 2026 was reintroduced in the Lok Sabha during the Monsoon Session. The Bill seeks to amend the Foreign Contribution (Regulation) Act, 2010, with the stated objective of enhancing transparency and accountability in the regulation of foreign contributions. On concerns regarding the potential seizure of NGO assets, including places of worship, hospitals, and educational institutions, Kwatra clarified that statutory provisions governing asset custody following registration cancellation or surrender have been in place since 2010 and are not new. "When a registration is cancelled or surrendered, foreign contributions and the assets created from them already vest in a State Government authority. This has been in force since 2010. It is not new," Kwatra stated. "What the 2026 Bill adds is a designated authority to safeguard those assets -- and a way back. If the organisation restores its registration, all assets and unused funds are returned in full," he wrote on X. He further underscored specific statutory safeguards designed to protect religious properties and ensure continuity of worship across faiths. "Places of worship carry their own protection. Where a cancelled association has created property connected to a place of worship, that property goes to another FCRA-registered association of the same faith to ensure continuity of worship," he added. Directly responding to assertions that the legislation targets specific religious groups or minority charities, the Ambassador maintained that the legal framework operates on absolute religious neutrality. "Nothing could be farther from it. The Act applies uniformly to all organisations regardless of religion, community or ideology," Kwatra noted, clarifying that faith-based welfare activities, including religious education, maintenance of places of worship, and charitable work by organisations of every faith, continue to be eligible for foreign funding.

# వైద్య విద్యార్థిని ప్రియాంక అకాల మరణం విచారకరం

### ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్



**రాజమహేంద్రవరం, ఆగస్టు 10 :** వైద్య విద్యార్థిని ప్రియాంక అకాల మరణం తీవ్రంగా కలచివేసిందని రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మేరకు సోమవారం హైదరాబాద్ నుంచి ఆయన పత్రికా ప్రకటన విడుదల చేశారు. ఎంతో కష్టపడి, ఎన్నో ఆర్థిక ఇబ్బందులను అధిగమించి తమ కుమార్తెను డాక్టర్‌గా చూడాలన్న తల్లిదండ్రుల కల ఇలా విషాదాంతం కావడం అత్యంత బాధాకరమన్నారు. ఎంతో కష్టపడి కూతురిని వైద్య విద్య చదివించిన ఆ బీసీ కుటుంబం ప్రస్తుతం అనుభవిస్తున్న ఆవేదన వర్ణనాతీతమని పేర్కొన్నారు. డాక్టర్‌గా తమ కుమార్తెను చూడాలన్న తల్లిదండ్రుల ఆశలు, ఎన్నో సంవత్సరాల కష్టం ఒక్కసారిగా ఆవేదనగా మారడం ప్రతి ఒక్కరినీ కలచివేస్తోందన్నారు. ఆదివారం హైదరాబాద్‌కు వెళ్తున్న ప్రయాణంలో బాధిత కుటుంబ సభ్యులతో స్వయంగా మాట్లాడి, వారి పరిస్థితిని తెలుసుకున్నానని ఆదిరెడ్డి శ్రీనివాస్ తెలిపారు. కుటుంబ సభ్యులు ఎదుర్కొంటున్న ఇబ్బందులు, వారి ఆవేదనను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్లడం జరిగిందన్నారు. బాధిత కుటుంబానికి ప్రభుత్వం అండగా నిలుస్తూ వైద్య ఖర్చుల కోసం రూ.10 లక్షలు, కుటుంబానికి రూ.20 లక్షల ఆర్థిక సహాయం అందించేందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రకటించడం జరిగిందన్నారు. ఈ కష్ట సమయంలో ఆర్థిక సహాయంతో పాటు ప్రభుత్వం అన్ని విధాలుగా కుటుంబానికి అండగా ఉంటుందని స్పష్టం చేశారు. ప్రియాంక మరణానికి సంబంధించిన ఘటనపై సమగ్ర దర్యాప్తు జరిగి, వాస్తవాలు వెలుగులోకి రావాలని, బాధిత కుటుంబానికి తగిన న్యాయం జరగాలని ఆకాంక్షించారు. దర్యాప్తు విషయంలో ఎలాంటి అనుమానాలకు తావు లేకుండా నిష్పక్షపాతంగా విచారణ జరిగేలా ప్రభుత్వం అవసరమైన చర్యలు తీసుకుంటుందని తెలిపారు. ఒక బీసీ కుటుంబం తమ కుమార్తెను డాక్టర్‌గా తీర్చిదిద్దేందుకు చేసిన త్యాగం, కష్టం వృథా కాకూడదని, ఆమె మరణానికి దారితీసిన పరిస్థితులపై నిజానిజాలు వెలుగులోకి రావాల్సిన అవసరం ఉందని ఆదిరెడ్డి శ్రీనివాస్ పేర్కొన్నారు. ప్రియాంక కుటుంబం ఒంటరిగా లేదని, ఈ క్లిష్ట సమయంలో కూటమి ప్రభుత్వం, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, తాను కుటుంబానికి అండగా ఉంటామని ఎమ్మెల్యే వాసు భరోసా ఇచ్చారు. ప్రియాంక ఆత్మకు శాంతి చేకూరాలని, ఆమె కుటుంబ సభ్యులకు భగవంతుడు మనోధైర్యాన్ని ప్రసాదించాలని ఆదిరెడ్డి శ్రీనివాస్ ప్రార్థించారు.

# ప్రతిపక్ష పార్టీ గొంతు నొక్కాలని చూడటం దారుణం..

### లోకేష్ రాజీనామా చేసేవరకు వెనక్కి తగ్గేది లేదు...
### మెడికో ప్రియాంక కుటుంబానికి న్యాయం చేయాల్సిందే..



**రాజమహేంద్రవరం, ఆగస్టు 10 :** రాజమహేంద్రవరం మాజీ ఎంపీ, వైసిపి జాతీయ అధికార ప్రతినిధి, సిటీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ మార్గాని భరత్ రామ్ నివాసం వద్ద సోమవారం తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. పెద్దఎత్తున ఉదయం నుంచి మోహరించిన పోలీసులు ఆయనను ఇంట్లోనే గృహ నిర్బంధం (హౌస్ అరెస్ట్) చేయడంతో వైసిపి శ్రేణులు పెద్దఎత్తున ఆందోళనకు దిగాయి. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పిలుపు మేరకు మార్గాని భరత్ రామ్ ఆధ్వర్యంలో డీఎస్సీ లో స్కామ్‌పై సిబిఐ విచారణ, ఫీజు రీ ఎంబర్స్‌మెంట్, అలాగే యువతకు నిరుద్యోగ భృతి 3 వేల రూపాయలు ఇస్తానని అబద్ధపు హామీతో నెగ్గిన కూటమి ప్రభుత్వాన్ని ఎండగట్టే కార్యక్రమంలో భాగంగా గోకవరం బస్టాండ్ ఆనం కళా కేంద్రం నుంచి బైక్ ర్యాలీకి పేపర్ మిల్ వద్దనున్న వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించాలని పిలుపునివ్వడం జరిగింది. ఈ ర్యాలీకి వెళ్లకుండా మార్గాని భరత్‌ను పోలీసులు హౌస్ అరెస్టు చేసారు. ఈ విషయం తెలుసుకున్న వైసిపి నాయకులు పెద్దఎత్తున ఓఎన్‌జిసి బేస్ కాంప్లెక్స్ పక్కన ఉన్న మార్గాని భరత్ రామ్ నివాసానికి చేరుకున్నారు. పోలీసులు వందల సంఖ్యలో మోహరించి ఆయనను ఇంటి నుంచి బయటికి రాకుండా అడ్డుకోవడంతో గందరగోళం చేలరేగింది. పోలీసులు తీరును నిరసిస్తూ భరత్ అక్కడే ధర్నా నిర్వహించారు. ప్రజా స్వామ్యంలో నిరసన తెలిపే హక్కును కూడా కూటమి ప్రభుత్వం కాలరాస్తోందని, ఇప్పటికే అక్రమంగా కేసులు పెట్టి వైసిపి నాయకులు, కార్యకర్తలను పోలీసులు వేధింపులకు గురిచేస్తున్నారని మండిపడ్డారు. ప్రధాన ప్రతిపక్ష పార్టీగా ఉన్న వైసిపి శాంతి యుతంగా ర్యాలీ చేయడానికి సిద్ధమైతే ఈ విధంగా హౌస్ అరెస్టు ఎలా చేస్తారంటూ పోలీసులను నిలదీసారు. పోలీసులను అడ్డుపెట్టుకుని కూటమి ప్రభుత్వం నిరంకుశంగా పాలన సాగిస్తోందని, ఈ విధానాలు ఎల్లకాలం ముందుకు సాగవని మండిపడ్డారు. మళ్లీ రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం అధికారంలోకి రావడం.. జగన్మోహన్ రెడ్డి ముఖ్య మంత్రి కావడం తథ్యమన్నారు. డిఎస్సీ స్కామ్‌పై వైసిపి ఎట్టి పరిస్థితుల్లోనూ వెనక్కి తగ్గదని, సిబిఐ విచారణ జరిపించి నిజాలు నిగ్గు తేల్చేవరకు ఉద్యమాలు కొనసాగుతాయని స్పష్టం చేసారు. డిఎస్సీ స్కామ్‌కు నైతిక బాధ్యత వహిస్తూ నారా లోకేష్ రాజీనామా చేసే వరకు పోరాటం కొనసాగిస్తామని తెలిపారు. మెడికో ప్రియాంకను దారుణంగా కారుతో గుద్ది హత్య చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేసారు. తాము ఈ ఘటనపై స్పందించి సామాజిక మాధ్యమాల ద్వారా ప్రచారం చేసిన తరువాతనే పోలీసులు విచారణ ప్రారంభించారని, నిందితులను వెనకేసుకుని వచ్చిన వారిపై కూడా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసారు. ఆమె కుటుంబానికి బాసటగా నిలవాల్సిన ప్రభుత్వం మీన మేషాలు లెక్కించిందని ధ్వజమెత్తారు. ఆమె కుటుంబానికి న్యాయం జరిగే వరకు వైసిపి తరపున తాము అండగా నిలబడతామని తెలిపారు. చేతకాని ప్రభుత్వాలు అధికారంలో ఉంటే రాష్ట్రంలో పాలన ఇలాగే సాగుతుందని, ప్రజా ప్రతినిధులు ఉండి కూడా ఈ కేసును నిష్పక్షపాతంగా విచారణ చేయలేకపోవడం దారుణమన్నారు. ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

# తూర్పుగోదావరి స్పందనలో 296 అర్జీలు స్వీకరణ



రాజమహేంద్రవరం (జిఎస్ బి వార్త) ప్రజల సమస్యలను సత్వర పరిష్కారం చేసే దిశగా ప్రతి సోమవారం నిర్వహించే ప్రజా ఫిర్యాదుల స్వీకరణ కార్యక్రమం ను జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ వై. మేఘా స్వరూప్తో కలిసి ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. కార్యక్రమానికి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజలు భూ సమస్యలు, పంచాయతీరాజ్, గృహ నిర్మాణం, ఆరోగ్యం, విద్య, విద్యుత్, రవాణా, సంక్షేమ పథకాలు తదితర అంశాలపై వినతిపత్రాలు సమర్పించారు. అందిన ప్రతి అర్జీని సంబంధిత శాఖలకు పంపించి, నిర్దేశిత కాలవ్యవధిలో పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజల సమస్యలను ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యంగా పరిగణిస్తోందని, ప్రతి అర్జీపై సంబంధిత అధికారులు బాధ్యతతో స్పందించి పరిష్కారం అందించాలని సూచించారు. పెండింగ్ అర్జీలను నిరంతరం సమీక్షించి, బాధితులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. 1100 టోల్ ఫ్రీ నెంబర్, www.meekosam.ap.gov in ద్వారా ఆన్లైన్ లో అర్జీలు స్వీకరించడం జరుగుతుందని తెలిపారు.

శాఖల వారీగా పరిశీలిస్తే, రెవెన్యూ క్లినిక్‌కు సంబంధించిన భూ, పట్టాదారు, వారసత్వం, ఆక్రమణలు తదితర అంశాలపై అత్యధికంగా 157 అర్జీలు అందాయి. పంచాయతీరాజ్ మరియు గ్రామీణాభివృద్ధి శాఖకు 48, హోం శాఖకు 30, పశుసంవర్ధక, పాడి పరిశ్రమ మరియు మత్స్యశాఖకు 21 అర్జీలు వచ్చాయి. వ్యవసాయ మరియు సహకార శాఖకు 5, ఇంధన శాఖకు 5, ఆరోగ్య, వైద్య మరియు కుటుంబ సంక్షేమ శాఖకు 3, పాఠశాల విద్య శాఖకు 3 అర్జీలు అందాయి. రవాణా--రోడ్లు--భవనాలు, స్వర్ణ గ్రామం--స్వర్ణ వార్డు, జలవనరులు, సామాజిక సంక్షేమం, వినియోగదారుల వ్యవహారాలు--ఆహార--పౌర సరఫరాల శాఖలకు చెరో 2 అర్జీలు వచ్చాయి. ఉన్నత విద్య, మున్సిపల్ పరిపాలన మరియు పట్టణాభివృద్ధి, మైనార్టీ సంక్షేమం, గృహనిర్మాణం, మహిళా--శిశు--దివ్యాంగ--వృద్ధుల సంక్షేమం, నైపుణ్యాభివృద్ధి మరియు శిక్షణ, కార్మిక--ఫ్యాక్టరీలు--బాయిలర్లు--ఇన్సూరెన్స్ మెడికల్ సర్వీసెస్ శాఖలకు చెరో 1 అర్జీ చొప్పున అందింది. మొత్తం 289 ఆన్‌లైన్, 7 ఆఫ్‌లైన్ అర్జీలు కలిసి 296 అర్జీలు స్వీకరించబడినట్లు అధికారులు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా అధికారులు జెడ్ కలెక్టరేట్‌కు చెందిన వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# 12న శ్రీలక్ష్మీ కుబేర సుదర్శన హోమం




రాజమహేంద్రవరం, ఆగస్టు 10 : ఈనెల 12వ తేదీన శ్రీ వేంకటేశ్వర ఆనం కళాకేంద్రం దగ్గర శ్రీ కల్యాణ వేంకటేశ్వర స్వామి ఆలయంలో శ్రీలక్ష్మీ కుబేర సుదర్శన హోమం, రుద్ర ఏకాదశని పూర్వక సహస్ర ఘటాభిషేకం నిర్వహిస్తున్నట్లు కమిటీ సభ్యులు నందూరి సుబ్బారావు, ఏవి రమణ, పెదిరెడ్ల శ్రీనివాస్, క్రతువు నిర్వాహకులు బోడెం నాగ సత్య రవికుమార్ చెప్పారు. దేశంలోనే తొలిసారిగా పెద్దఎత్తున చేస్తున్న ఈ కార్యక్రమం కోసం గడిచిన నెలరోజుల నుంచి ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. పురజనులంతా పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. స్థానిక గణేష్ చౌక్ లోని ప్రెస్ క్లబ్ లో వాకచర్ల కృష్ణ, దూర్వాసుల సత్యనారాయణ మూర్తిలతో కల్సి సోమవారం ఉదయం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ఈ క్రతువు విశేషాలు వివరించారు. నందూరి సుబ్బారావు మాట్లాడుతూ ప్రతినెలా అమావాస్య నాడు శ్రీ లక్ష్మీ కుబేర హోమం చేస్తున్నారని అయితే ఈసారి ఆషాడ అమావాస్యను పురస్కరించుకుని అందరి శ్రేయస్సుకోసం భారీ ఎత్తున లక్ష్మీ కుబేర సుదర్శన హోమం, రుద్ర ఏకాదశని పూర్వక సహస్ర ఘటాభిషేకం తలపెట్టినట్లు చెప్పారు. బహుశా దేశంలో ఎక్కడా ఇంతభారీ ఎత్తున ఇలాంటి కార్యక్రమం చేయడం ఇదే తొలిసారి కావచ్చని అన్నారు. ప్రస్తుతం దేశంలో తాండవిస్తున్న అనేక సమస్యల పరిష్కారం కోసం, వ్యవసాయ వృద్ధి కోసం, అన్ని రంగాల్లో ఉన్నవారి శ్రేయస్సు కోసం ఈ క్రతువు నిర్వహిస్తున్నామని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఆరోజు ఉదయం పుష్కర్ ఘాట్ నుంచి గుడ్లగూబ వాహనంపై శ్రీ మహాలక్ష్మీ అమ్మవారిని ఊరేగింపుగా తీసుకొస్తామని, ఇందులో గోదావరి జలాలను బిందెలతో తీసుకుని 1008మంది సువాసినిలు పాల్గొంటారని ఆయన తెలిపారు. సువాసినిల చేతులమీదుగానే సహస్ర ఘటాభిషేకం నిర్వహిస్తారని ఆయన తెలిపారు. ఆరోజు సాయంత్రం లక్ష్మీ సహస్ర కుంకుమార్చన, లక్ష్మీ హవనం, కుబేర హవనం, సుదర్శన హవనం, పూర్ణాహుతి, వేదాశీర్వచనం ఉంటాయని సుబ్బారావు వివరించారు. ఏవి రమణ మాట్లాడుతూ ఈ క్రతువు సందర్భంగా 1008మంది మహిళలు గోదావరి జలాలను పుష్కరాల రేవు నుండి ఊరేగింపుగా తీసుకొస్తారని తెలిపారు. కోలాహలంగా సాగే ఈ ఊరేగింపులో గుడ్లగూబ వాహనంపై శ్రీ మహాలక్ష్మీ అమ్మవారు కొలువై ఉంటారని తెలిపారు. అనావృష్టి పరిస్థితుల నుండి గట్టెక్కించి, అందరికీ ఆయురారోగ్య ఐశ్వర్యాలు సిద్ధించాలని కోరుకుంటూ ఈ క్రతువు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. నెలరోజుల నుండి ఈ కార్యక్రమం కోసం కృషి చేస్తున్నామని, ఇందులో భాగంగా ఎవరి దగ్గరకు వెళ్లినా తమకుతోచిన రీతిలో సాయం అందించి సహకరిస్తున్నారని ఆయన చెబుతూ అందరికీ ధన్యవాదాలు తెలిపారు. బోడెం నాగ సత్య రవికుమార్ శర్మ మాట్లాడుతూ కలియుగంలో మానవుని కోరికలు, నెరవేరుటకు లక్ష్మీదేవి అనుగ్రహం కలుగుటకు లక్ష్మీశక్తి సాధన అవసరం అన్నారు. ప్రతీ వస్తువులో ఉండే మూలశక్తి స్వరూపమే లక్ష్మీదేవి అన్నారు. అష్టలక్ష్మీ స్వరూపమైన మహాలక్ష్మీ దేవిని ఆరాధిస్తే గృహములు, వ్యాపార సంస్థలు, విద్యాసంస్థలు, ఉద్యోగ, వ్యవసాయములు, ఇలా అన్ని రంగాలలోనూ లక్ష్మీదేవి అనుగ్రహం వలన అభివృద్ధి సిద్ధిస్తుందని ఆయన అన్నారు. ఈ ఆషాఢ మాసంలో వారాహీ నవరాత్రులు ముగిశాక మహాలక్ష్మీ దేవిని ఆరాధించుట వలన మంచి లక్ష్మీ యోగం సిద్దిస్తుందన్నారు. ఆషాఢమాస చివరగా వచ్చే అమావాస్య రోజున శ్రీలక్ష్మీ కుబేర సుదర్శన హోమంలో భాగంగా ఈ సహస్ర ఘటాభిషేకం అమ్మవారికి చేయడం వలన సర్వ ఇష్టి, సర్వ సమృద్ధి, సర్వ సౌభాగ్యాలు, సంపద వృద్ధి కలుగుతుందని శాస్త్రం చెబుతోందని ఆయన అన్నారు. అమ్మవారి ఊరేగింపు జరపడం వలన అతివృష్టి, అనావృష్టి, రాజబాధ, చోర భయములు, అగ్ని భయములు తొలగి, మహ మారీ స్ఫోటక, విష జ్వరాధి, సర్వరోగ నివారణ కలుగుతుందన్నారు. ఆరోజున 121మంది ఋత్విక్కులతో కార్యక్రమాలు నిర్వహిస్తామని శ్రీ రవికుమార్ చెప్పారు. ఉదయం ఊరేగింపు అనంతరం సువాసినిల తో సహస్ర ఘటాభిషేకం చేయిస్తామన్నారు. ఆరోజు సాయంత్రం 4 గం.లకు శ్రీ లక్ష్మీకుబేర సుదర్శన హవనం మండపారాధన, వచ్చిన భక్తులందరిచే లక్ష్మీ సహస్రకుంకుమార్చన జరుపనున్నట్లు తెలిపారు. లక్ష్మీ హవనము, కుబేర హవనము, సుదర్శన హవనము, పూర్ణాహుతి అనంతరం 16 రకాల హారతులు ఇవ్వబడతాయని ఆయన చెప్పారు. పెదిరెడ్ల శ్రీనివాస్ మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్యే రౌతు సూర్యప్రకాశరావు, కూర్మదాసు సారధ్యంలో కమిటీ సభ్యులంతా ఏర్పాట్లతో నిమగ్నం అయ్యామని చెప్పారు. ముత్తైదువల కోసం లలితా సహస్ర పారాయణ చేసే మహిళలు, దైవభక్తి గల మహిళలను సమీకరించామని వారందరికీ చీరలు అందజేశామని తెలిపారు. ఆరోజు వేకువఝామున బిందెలు ఇస్తామని, పుష్కర్ ఘాట్ నుంచి జలాలు తీసుకుని ఊరేగింపులో పాల్గొంటారని ఆయన చెప్పారు. ఊరేగింపు కోటగుమ్మం, లక్ష్మీవారపు పేట, దేవీచౌక్, నాగదేవి సెంటర్ మీదుగా కళాకేంద్రం దగ్గర శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయానికి చేరుతుందని వివరించారు. ఏవిరమణ సౌజన్యంతో ఐదు రకాల ప్రసాదాలను వితరణ చేయనున్నట్లు ఆయన తెలిపారు.

# రాష్ట్ర అభివృద్ధి లక్ష్యంగా ముందుకు సాగుతున్నాం...

### వద్దిపర్రులో జరిగిన రెండేళ్ల నమ్మకం అభివృద్ధి సంక్షేమం కార్యక్రమంలో
### ఎమ్మెల్యే బండారు సత్యానందరావు...



**కొత్తపేట , ఆగస్టు 10 :** రాష్ట్ర అభివృద్ధి, గ్రామాల అభివృద్ధి లక్ష్యంగా కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతుందని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు వ్యాఖ్యానించారు. సోమవారం ఆత్రేయపురం మండలం వద్దిపర్రులో రెండేళ్ల కూటమి ప్రభుత్వం నమ్మకం, సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. మొదటగా గ్రామంలో జలజీవన్ మిషన్ ద్వారా రూ.65 లక్షలతో నూతనంగా నిర్మించిన వాటర్ ట్యాంకును ప్రారంభించారు. అనంతరం ఇంటింటికి వెళ్లి గత రెండేళ్లలో జరిగిన అభివృద్ధి కార్యక్రమాల గురించి ప్రజలకు వివరించి కరపత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇచ్చిన ప్రతి హామీని నిలబెట్టుకోవడానికి ప్రభుత్వం విశేషంగా కృషి చేస్తుందన్నారు. సామాజిక భద్రతా పింఛన్ల పెంపు, అన్నదాత సుఖీభవ, దీపం 2 పథకం, తల్లికి వందనం, స్త్రీ శక్తి తదితర సంక్షేమ పథకాలను అందిస్తున్న విషయాన్ని ప్రజలకు వివరించారు. వైసీపీ పాలనలో అరాచకం రాజ్యమేలితే కూటమి పాలనలో రాష్ట్రం అభివృద్ధి దిశగా అడుగులు వేస్తుందన్నారు. గత రెండేళ్లలో ఒక్క వద్దిపర్రు గ్రామంలోనే సంక్షేమ పథకాల అమలుతో పాటు ఎంతో అభివృద్ధి జరిగిందన్నారు. అన్నదాత సుఖీభవ కింద గ్రామంలోని రైతులకు రూ.68.04 లక్షలు అందజేయడం జరిగిందన్నారు. ఆటో డ్రైవర్లు 12 మంది ఉంటే వారికి రూ.1.80 లక్షలు అందజేయడం జరిగిందన్నారు. మారిశెట్టివారిపాలెం ఆర్ అండ్ బి రోడ్డు నుంచి బీటీ రోడ్డు రూ.40 లక్షలతో పూర్తి చేశామన్నారు. రూ.50 లక్షలతో ఆర్ అండ్ బి రోడ్డు నుంచి రజక పేట వరకు బీటీ రోడ్డును నిర్మించామన్నారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధులు రూ.15 లక్షలతో సిసి రోడ్డు నిర్మించడం జరిగిందన్నారు. పంచాయతీ నుంచి ఏటిగట్టు వరకు రూ.50 లక్షలతో సిమెంట్ రోడ్డు నిర్మించామన్నారు. రూ.1.90 లక్షలతో చేతిపంపుల ఏర్పాటు జరిగిందన్నారు. రూ.65 లక్షలతో వాటర్ ట్యాంకు పూర్తి చేశామన్నారు. అంతర్గత సీసీ రోడ్లు రూ.5 లక్షలతో పూర్తి చేసామన్నారు. డ్రైనేజీలు సైతం రూ.15 లక్షలతో నిర్మించామన్నారు. గోకులాలు సైతం నిర్మించామన్నారు. ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి సైతం నిధులు గ్రామంలో ఎక్కువ మందికి అందజేశామన్నారు. వైసీపీ ప్రభుత్వంలో ఒక్కరు కూడా ముఖ్యమంత్రి సహాయనిధి పొందిన వాళ్లు లేరన్నారు. రూ. 35 లక్షలతో ధవళేశ్వరం బ్యారేజీ పై రోడ్డు నిర్మించడం జరిగిందన్నారు. బ్యారేజ్ ఉనికే కోల్పోయే స్థితిని వైసీపీ ప్రభుత్వం తీసుకొస్తే, కూటమి ప్రభుత్వంలో స్వయంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వచ్చి గేట్ల మరమ్మత్తు పనులకు శ్రీకారం చుట్టారన్నారు. వద్దిపర్రు మెయిన్ రోడ్ సిమెంట్ రోడ్డు గా అభివృద్ధి చేయడానికి కృషి చేస్తున్నామన్నారు.

# మెడికో ప్రియాంక మృతి పట్ల జనసేన నేత వై.శ్రీనివాస్ దిగ్భ్రాంతి

**రాజమహేంద్రవరం, ఆగస్టు 10 :** వైద్య విద్యార్థిని ప్రియాంక మృతి అత్యంత బాధాకరమని జనసేన పార్టీ రాజమహేంద్రవరం మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు వై. శ్రీనివాస్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ప్రియాంక మృతికి కారణమైన ఘటనపై కేసు విచారణను వేగవంతం చేసి, నిందితులను కఠినంగా శిక్షించాలని కోరారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఈ ఘటనపై వెంటనే స్పందించి ప్రియాంక కుటుంబానికి అండగా నిలిచారని తెలిపారు. ఈ ఘటనలో మానవతా దృక్పథంతో స్పందించిన ప్రభుత్వం ప్రియాంక వైద్య చికిత్సకు అయిన ఖర్చులతో పాటు రూ.20 లక్షల ఆర్థిక సహాయాన్ని రాష్ట్ర పర్యాటక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ ద్వారా ప్రకటించిందన్నారు.రాజమహేంద్రవరం నగర శాసనసభ్యులు ఆదిరెడ్డి శ్రీనివాస్ ప్రియాంక కుటుంబ సభ్యులతో ఎప్పటికప్పుడు మాట్లాడుతూ ధైర్యం చెప్పి అండగా నిలిచారన్నారు.ప్రియాంక కుటుంబానికి కూటమి ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుందని పేర్కొన్నారు.

# జిల్లాలో ఆక్వా సాగు బలోపేతం చేసి రైతులకు మెరుగైన ఆదా యం పొందే విధంగా చర్యలు

### జిల్లా కలెక్టర్ డా. ఆర్. మహేష్ కుమార్



అమలాపురం, ఆగస్టు 10:(జిఎస్ బి వార్త) : జిల్లాలో ఆక్వా సాగు బలోపేతం చేసి రైతులకు మెరుగైన ఆదాయం పొందే విధంగా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ తెలిపారు. సోమ వారం స్థానిక కలెక్టరేట్లో కలెక్టర్ ఛాంబర్ నందు మత్స్య శాఖ అధికారులతో ఆక్వా సాగులో ఆధునిక పద్ధతులను విస్తృతంగా అమలు చేయడం, వ్యాధుల నియంత్రణ, నాణ్యమైన సీడ్ వినియోగం, చెరువుల నిర్వహణ, ఆక్వా జోనింగ్, మార్కెటింగ్ అవకాశాల పెంపు తదితర అంశాలపై సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ విస్తృత స్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లాలో ఆక్వా రంగాన్ని మరింత అభివృద్ధి చేసి, రొయ్యలు, చేపల సాగు ద్వారా రైతులకు మెరుగైన ఆదాయం లభించేలా సమగ్ర చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లాలో ప్రస్తుతం కొనసాగుతున్న ఆక్వా సాగు పరిస్థితులు, రైతులు ఎదుర్కొంటున్న సమస్యలు, సాగులో వస్తున్న వ్యాధులు, దిగుబడులు, మార్కెట్ ధరలు, ప్రాసెసింగ్, ఎగుమతులు తదితర అంశాలపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. రైతులకు నష్టం కలగకుండా ముందస్తు ప్రణాళికతో సాగు చేపట్టేలా అవసరమైన సాంకేతిక మార్గదర్శకాలు అందించాలని సూచించారు. నాణ్యమైన ఆక్వా దిగుబడులకు చెరువుల నిర్వహణ అత్యంత కీలకమని కలెక్టర్ స్పష్టం చేశారు. క్రాప్ హాలిడే సమయంలో చెరువుల అడుగు భాగంలో పేరుకుపోయే సుమారు 1 నుంచి 1.5 అంగుళాల మేర స్లడ్జ్‌ను పూర్తిగా తొలగించి, చెరువులను బాగా ఎండబెట్టాలని సూచించారు. ఆక్వా సాగులో నాణ్యమైన సీడ్ వినియోగం అత్యంత ముఖ్యమని కలెక్టర్ తెలిపారు. బయోఫ్లాక్ పద్ధతిని వినియోగించి నర్సరీల్లో సుమారు ఒక నెల పాటు పిల్లలను పెంచడం ద్వారా ప్రారంభ దశలోనే వాటి ఆరోగ్య పరిస్థితిని పరిశీలించి, వ్యాధుల ముప్పును తగ్గించుకునే అవకాశం ఉంటుందని తెలిపారు. ఆక్వా సాగు రంగంలో ప్రతి సంవత్సరం ఏప్రిల్ 15 నాటికి హార్వెస్టింగ్ పూర్తి చేసి, మే నెలలో చెరువులను ఎండబెట్టి, ఆగస్టులో నీటిని నింపి, సెప్టెంబర్ మొదటి వారం నాటికి కొత్త సీడ్ వేసుకునేలా రైతులు ప్రణాళిక రూపొందించుకోవాలని సూచించారు. ఈ విధంగా పంటల మధ్య విరామం, చెరువుల శుద్ధి, నీటి నిర్వహణకు తగిన సమయం లభిస్తుందని, తద్వారా వ్యాధుల నియంత్రణతో పాటు ఉత్పత్తి సామర్థ్యం పెరిగే అవకాశం ఉంటుందని తెలిపారు. ఆక్వా సాగులో పారదర్శకత, పర్యవేక్షణ పెంచేందుకు ప్రతి చెరువుకు 11 అంకెల ఆల్ఫా-న్యూమరిక్ కోడ్ జారీ చేస్తున్నట్లు అధికారులు కలెక్టర్‌కు వివరించారు. ఆక్వా సాగు ప్రాంతాలను శాస్త్రీయంగా నిర్వహించేందుకు ప్రస్తుతం ఉన్న 252 ఆక్వా క్లస్టర్లను హేతుబద్ధీకరించి, అవసరమైన మేరకు వాటి సంఖ్యను తగ్గించే చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. వ్యవసాయ భూములకు నష్టం కలగకుండా ఆక్వా చెరువుల ఏర్పాటు, నిర్వహణపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని కలెక్టర్ సూచించారు. పక్కనే ఉన్న వ్యవసాయ భూములకు కనీసం 10 మీటర్ల దూరం పాటించడంతో పాటు సీపేజ్ డ్రైన్ ఏర్పాటు చేయడం తప్పనిసరిగా అమలు చేయాలని అధికారులను ఆదేశించారు. ఆక్వా ఉత్పత్తుల మార్కెటింగ్‌లో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను కూడా కలెక్టర్ సమీక్షించారు. జిల్లాలోని ప్రాసెసింగ్ ప్లాంట్లలో తగినంత మిగులు సామర్థ్యం ఉన్నప్పటికీ, రైతులు ఎక్కువగా మర్చంట్ ఎక్స్‌పోర్టర్లపై ఆధారపడాల్సిన పరిస్థితి ఉందని పేర్కొన్నారు. ఈ పరిస్థితిని మార్చేందుకు దేశీయ మార్కెట్‌ను కూడా బలోపేతం చేయాల్సిన అవసరం ఉందన్నారు. జిల్లాలోని ఇంజనీరింగ్, మెడికల్ కళాశాలలు, హాస్టళు తదితర సంస్థల్లో రెడీ-టు-కుక్ విధానంలో శుభ్రం చేసిన ఆక్వా ఉత్పత్తులను అందించే అవకాశాలను పరిశీలించాలని సూచించారు. ఆక్వా సాగులో ముఖ్యంగా ఫీడ్ మిల్లుల వద్ద రైతులకు నష్టం కలగకుండా ఫీడ్ ధరలు, ఫీడ్ వినియోగం, కౌంట్ రేషియో వంటి అంశాలపై అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేయాలని సూచించారు. ప్రత్యామ్నాయ ఆక్వా సాగును ప్రోత్సహించాలన్నారు.వివిధ రకాల ఆక్వా ఉత్పత్తుల సాగు ద్వారా రైతులు మార్కెట్ ఒడిదుడుకుల ప్రభావాన్ని తగ్గించుకోవడంతో పాటు, తమ ఆదాయ మార్గాలను విస్తరించుకునే అవకాశం ఉంటుందని తెలిపారు. ఆక్వా సాగులో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని రైతులకు చేరువ చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. చెరువుల సిద్ధం నుంచి సీడ్ ఎంపిక, నీటి నాణ్యత, వ్యాధుల నియంత్రణ, ఫీడ్ వినియోగం, పంట కోత, మార్కెటింగ్ వరకు ప్రతి దశలో రైతులకు శాస్త్రీయ సూచనలు అందుబాటులో ఉండేలా చర్యలు చేపట్టాలన్నారు ఆక్వా రంగం కోనసీమ జిల్లాలో రైతుల జీవనోపాధికి కీలకమైన రంగమని, ఈ రంగంలో వచ్చే మార్పులు, వ్యాధులు, మార్కెట్ పరిస్థితులపై అధికారులు నిరంతరం అధ్యయనం చేసి రైతులకు మార్గదర్శకత్వం అందించాలని కలెక్టర్ డా. ఆర్. మహేష్ కుమార్ అన్నారు. ఆధునిక సాగు పద్ధతులను అనుసరించి, ఉత్పత్తి వ్యయాన్ని తగ్గించుకుని, నాణ్యమైన దిగుబడులు సాధించడం ద్వారా ఆక్వా రైతులు మరింత అధిక లాభాలు పొందేలా జిల్లా యంత్రాంగం అవసరమైన సహాయ సహకారాలు అందిస్తుందని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ సమావేశంలో మత్స్యశాఖ ఎడిషనల్ డైరెక్టర్ డాక్టర్ అంజలి జిల్లా మత్స్యశాఖ అధికారి ఎం కరుణాకర్ అల్లవరం, ఉప్పలగుప్తం డి ఎఫ్ ఓ లు ఆక్వా సాగు రైతులు తదితరులు పాల్గొన్నారు.

# మోటార్ సైకిళ్లు దొంగ అరెస్ట్

### 16 ద్విచక్ర వాహనాలు స్వాధీనం



కాకినాడ సిటీ ఆగస్టు 10 జి ఎస్ బి వార్త మోటార్ సైకిళ్లు దొంగ ను అరెస్ట్ చేసి , అతని వద్ద నుంచి 16 ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నామని అడిషనల్ ఎస్పీ అడ్మిన్ డాక్టర్ మహంతి కిషోర్ కుమార్ చెప్పారు. సోమవారం సాయంత్రం కాకినాడ త్రీ టౌన్ పోలీస్ స్టేషన్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సీ ఐ కె వీ ఎస్ సత్యనారాయణ తో కలిసి ఆయన వివరాలు వెల్లడించారు. జిల్లా ఏకాకినాడ త్రీ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో వాహనాలు దొంగతనం పై 5 కేసులు నమోదు అయ్యాయని వివరించారు. జిల్లా ఎస్పీ జి. బిందు మాధవ్ ఆదేశాలు మేరకు ద్విచక్ర వాహనం లు దొంగతనం పై ప్రత్యేక నిఘా పెట్టామని అన్నారు. కాకినాడ పరిసర ప్రాంతాల తో పాటు పిఠాపురం పోలీసు స్టేషన్ లో కలిపి మొత్తం 6 కేసులు నమోదు అయ్యాయని వివరించారు. దీంతో ఎస్పీ బిందు మాధవ్ ప్రత్యేక దృష్టి పెట్టారని, తన పర్యవేక్షణలో ప్రత్యేక క్రైమ్ బృందాలు ఏర్పాటు చేసి, సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించి నిందితుడి కోసం ప్రత్యేక గాలింపు చర్యలు చేపట్టామని పేర్కొన్నారు. దీనిలో భాగంగా కాకినాడ అయోధ్యనగర్ ప్రాంతానికి చెందిన గార్లపాటి వెంకన్న ను సీ ఐ కె వీ ఎస్ సత్యనారాయణ ఆధ్వర్యంలో ఎస్ ఐ వి.ఆంజనేయరాజు అరెస్ట్ చేశారని చెప్పారు. చెడు వ్యసనాలకు బానిసైన నిందితుడు సులభంగా డబ్బు సంపాదించాలి అనే ఉద్దేశ్యం తో దొంగతనాలకు పాల్పడినట్లు విచారణ లో వెల్లడైందని అన్నారు. రద్దీగా ఉండే ప్రాంతాలను ఎంచుకుని దొంగతనాలకు పాల్పడ్డాడని చెప్పారు. నిందితుడు నుంచి కాకినాడ వన్ టౌన్ కు సంబంధించి 3, టూ టౌన్ 4, త్రీ టౌన్ 5, తిమ్మాపురం 2, పిఠాపురం స్టేషన్ కు సంబంధించి 2 ద్వి చక్ర వాహనాలు కలిపి మొత్తం 16 వాహనాలు స్వాధీనం చేసుకున్నామని అన్నారు. నిదితుడి నీ పట్టుకున్న సీ ఐ కె వీ ఎస్ సత్యనారాయణ, ఎస్ ఐ వి ఆంజనేయ రాజు, హెడ్ కానిస్టేబుల్ సతీష్, కానిస్టేబుల్ మురళీ రాజు తో పాటు దర్యాప్తు లో పాల్గొన్న క్రైమ్ సిబ్బందిని ఎస్పీ బిందు మాధవ్ అభినందించారు.

# మెడికో పి.జి విద్యార్థి ప్రియాంక మృతికి నివాళులు

### రాజమహేంద్రి మహిళ డిగ్రీ మరియు పీజీ కళాశాల విద్యార్థినిలు.

**రాజమహేంద్రవరం, ఆగస్టు 11 :** మెడికో పి.జి. విద్యార్థిని ప్రియాంక మృతి కి సంతాప సూచికంగా ది. 10-08-2026 సోమవారం నాడు రాజమహేంద్రి విద్యాసంస్థల డైరెక్టర్ శ్రీమతి తేతలి సత్య సౌందర్య ఆధ్వర్యంలో రాజమహేంద్రి మహిళ డిగ్రీ మరియు పీ.జీ. కళాశాల విద్యార్థులు కళాశాల ఆవరణలో రెండు నిమిషాలు మౌనం పాటించి నివాళులర్పించినారు. రాజమహేంద్రి విద్యా సంస్థల డైరెక్టర్ శ్రీమతి తేతలి సత్య సౌందర్య మాట్లాడుతూ ప్రియాంక మృతికి కారకులపై పోలీసు వారు కఠినాతి కఠినమైన కేసులు పెట్టి చట్టం ముందు నిలబెట్టి కఠినంగా శిక్షించాలని చట్టాలను కఠినతరం చేసి ఇటువంటివి పునరావతం కాకుండా చూడాలని కోరారు. ప్రిన్సిపాల్ ఎం.కె.ఎస్. ప్రసాద్ మాట్లాడుతూ విద్యార్థులు బయటికి వెళ్లినప్పుడు పరిసరాలను కూడా గమనిస్తూ తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఏమాత్రం అనుమానం వచ్చినా వెంటనే 100 కి డయల్ చేసి పోలీసుల హెల్ప్ తీసుకోవాలని అన్నారు. మృత్యువుతో పోరాటం చేసి మృతిచెందిన మెడికో ప్రియాంక ఆత్మకు శాంతి చేకూరాలని, ప్రియాంక తల్లిదండ్రులకు, కుటుంబ సభ్యులకు ఆ భగవంతుడు మనోధైర్యాన్ని ఇవ్వాలని రాజమహేంద్రి మహిళా డిగ్రీ మరియు పీ.జీ. కళాశాల విద్యార్థినులు, అధ్యాపకులు అధ్యాపకేతర సిబ్బంది భగవంతుడ్ని ప్రార్థించారు .

Printed&published by on behalf (owner) Editor : GUNIPE SOBHAN BABU , Divya Publications, 4-160, DIWAN THOTA, PENUGUDURU, KAKINADA, ANDHRA PRADESH - 533016. printed at Rainbow printers ,6-84, SAIBABAPUNTHA ROAD, HUKUMPETA, RAJAHMUNDRY RURAL, EAST GODAVARI, ANDHRA PRADESH - 533107.RNI APBIL/26/A4072.email sobhangunipe@gmail.com.cell 9848899351.